




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 20 సోమవారం | జులై 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 125
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram, Visakhapatanm,Kurnool,Chittoor,Kadapa,and


## ఖోఖో విశ్వవిజేత
# భారత అమ్మాయిల జట్టు!

- ◆ ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఫైనల్‌లో
- ◆ 78-40తో నేపాల్‌ను చిత్తుచేసిన భారత్ జట్టు
- ◆ కోట్లాది మంది భారతీయుల అభినందనలు
- ◆ 13న ప్రారంభమైన ఖోఖో మొదటి ప్రపంచ కప్ పోటీలు

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
విశ్వవిజేత భారత అమ్మాయిల జట్టు! ఖోఖో ప్రపంచకప్‌లో భారత అమ్మాయిల జట్టు సత్తా చాటింది. ఇందులో భాగంగా.. ఖోఖో తొలి ప్రపంచకప్‌లో విజేతగా నిలిచింది. ఖోఖో ప్రపంచకప్ లో భారత అమ్మాయిల జట్టు సత్తా చాటింది. ఇందులో భాగంగా.. ఖోఖో తొలి ప్రపంచకప్‌లో విజేతగా నిలిచింది. ఆదివారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో 78-40తో నేపాల్‌ను చిత్తుచేసిన భారత్ విశ్వవిజేతగా నిలిచింది. సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఖోఖో ప్రపంచ కప్‌ను తొలిసారిగా ఈ ఏడాది నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్ లో భారత్ సత్తా చాటింది. పోరు మొదటి టర్న్ లో దూకుడుగా ఆడిన భారత్ 34-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలవగా.. తర్వాత రెండో టర్న్‌లో నేపాల్ కాస్త పుంజుకుని.. 35-24తో ముగించింది. అనంతరం జరిగిన మూడో టర్న్‌లో భారత్ మళ్లీ దూకుడు పెంచడంతో.. పాయింట్ల పట్టికలో ఆధిక్యాన్ని 49కి పెంచుకుంది. ఇక చివరి టర్న్‌లో కాస్త పుంజుకున్న నేపాల్ 16 పాయింట్లు సాధించగా.. భారత్ 38 పాయింట్లతో ఘన విజయం సొంతం చేసుకుంది. తొలి ఖోఖో ప్రపంచకప్ లో గెలిచి విశ్వవిజేతగా నిలిచింది. కాగా... ఈ ఏడాది మొదటి ఖోఖో ప్రపంచ కప్ జనవరి 13న ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన మొదటి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 176 పాయింట్లు సాధించిన భారత అమ్మాయిల జట్టు భారీ విజయాన్ని నమోదు చేసింది. తదుపరి ప్రత్యర్థులకు స్పష్టమైన సంకేతాలు పంపించింది. డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ ఈ క్రమంలో తర్వాత జరిగిన ప్రతీ మ్యాచ్‌లోనూ ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ ఫైనల్ కు దూసుకెళ్లింది. ఇక ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు తన ఆశయాలను నిజం చేస్తూ టైటిల్ ను కైవసం చేసుకుంది. కోట్లాది మంది భారతీయల అభినందనలు అందుకుంటుంది.

# నేడు పట్టాభిషేకం

- ◆ శ్వేతసౌధ పీఠంపై మరోసారి ట్రంప్
- ◆ అమెరికా అధ్యక్షుడిగా నేడు ట్రంప్ ప్రమాణం
- ◆ నాడు నిరసనలు.. నేడు అక్కడే సంబరాలు
- ◆ వేలాదిగా తరలివస్తున్న మద్దతుదారులు
- ◆ పీఠమెక్కిన తర్వాత చైనా,భారత్ పర్యటన

2



**వాషింగ్టన్-నవభూమిబ్యూరో:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం రెండోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. దేశం రాజకీయంగా రెండుగా చీలిపోయిన తరుణంలో వైట్ హౌస్‌లోకి తిరిగి వస్తున్న ట్రంప్ అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుద్దాం అన్న తన నినాదాన్ని నిలబెట్టుకుంటారని ఆయన మద్దతుదారులు ఆశిస్తున్నారు. ట్రంప్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వాషింగ్టన్‌లో గట్టి భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2021లో డెమొక్రాట్ అభ్యర్థి జో బైడెన్ చేతిలో ఓటమి పాలైన అనంతరం అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు తన మద్దతుదారులతో కలసి రాజధాని నగరంపై ట్రంప్ దండెత్తగా ఈసారి నిరసనలు, అశాంతి, హింస వంటి అవాంఛనీయ పరిణామాలేవీ జరగబోవని అధికారులు అంచనా వేస్తున్నారు.

గతానికి భిన్నంగా నగరం వేలాదిమంది ట్రంప్ మద్దతుదారుల సంబరాలతో సందడిగా మారింది. గత అధ్యక్ష ఎన్నికలలో బైడెన్ విజయం సాధించడంతో ఓటమి భారంతో ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి సైతం దూరంగా ఉన్న ట్రంప్ ప్రస్తుత 2024 ఎన్నికలలో అఖండ మెజారిటీతో గెలుపొందారు. 2012లో డెమొక్రట్ అభ్యర్థి బరాక్ ఒబామా తర్వాత అంతటి భారీ విజయం ట్రంప్‌కే దక్కడం విశేషం. అయితే రిపబ్లికన్ అభ్యర్థిగా విజయం సాధించి అధికార పీఠాన్ని ఎక్కనున్న ట్రంప్‌ను అమెరికా చరిత్రలోనే ఎవరికీ లేనంత మంది ప్రత్యర్థులతోపాటు మద్దతుదారులు కూడా ఉండడం గమనార్హం.

రాజకీయంగా తనను విభేదించేవారిని కలుపుకునిపోతూ తాను చేసిన ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోవడం ట్రంప్‌కు కత్తిమీద సాముగా మారనున్నది. అమెరికా అధ్యక్షుడిగా తాను చేసే తొలి ప్రసంగంలో ఐక్యతను సాధించడమే

# హైదరాబాద్‌లో ఐటీ పార్క్

- ● హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి..!!
- ● క్యాపిటల్ లాండ్‌తో రేవంత్ ప్రభుత్వం ఎంఓయూ
- ● రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టనున్న క్యాపిటల్ లాండ్
- ● ఒక మిలియన్ చ.అ. విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
ముఖ్యమంత్రి రేవంత్ పెట్టబడుల ప్రయత్నాలు ఫలమిస్తున్నాయి. సింగపూర్ పర్యటనలో సీఎం రేవంత్ వరుస ఒప్పందాలు చేసుకుంటున్నారు. రేవంత్ టీం దావోస్ పర్యటనకు ముందుగా సింగపూర్‌లో పలు సంస్థలతో చర్చలు చేస్తోంది. తెలంగాణలో పెట్టబడులు.. సహకారం పైన అవగాహన ఒప్పందాలు చేసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్‌లో ఐటీ పార్క్ కోసం క్యాపిటల్ లాండ్‌తో రేవంత్ ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. ఇక, దావోస్ కేంద్రంగా పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో రేవంత్ సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ సింగపూర్ పర్యటనలో పలు ఒప్పందాలు చేసుకుంటున్నారు. పెట్టుబడి దారులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థ క్యాపిటల్యాండ్ ముందుకొచ్చింది. దాదాపు ఒక మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్యాండ్ కీలక నిర్ణయం ప్రకటించింది. ప్రీమియం సౌకర్యాలను కోరుకునే బ్లూ-చిప్ కంపెనీలు. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను కొత్త ప్రాజెక్ట్ తీర్చనుంది. క్యాపిటల్ ల్యాండ్ కొత్త ప్రాజెక్ట్, హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహద పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్ సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో ఇదొక మైలురాయిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే మూడు వ్యాపార పార్కులను కాపిటాల్యాండ్ నిర్వహిస్తోంది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ , ఎవాన్స్ హైదరాబాద్, సైబర్ పెర్ల్ ఏర్పాటు చేసిన క్యాపిటల్యాండ్ హైదరాబాద్‌లో

# ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ● మోదీ-చంద్రబాబు సారధ్యంలో ఏపీ మూడింతల అభివృద్ధి
- ● వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని బెడ్‌స్థాయికి తెచ్చాం
- ● ఆరు నెలల్లో ఏపీకి మోదీ రూ. 3 లక్షల కోట్లు సాయం
- ● ఏపీ భవిష్యత్తుపై భరోసా ఇచ్చిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా
- ● వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ భవిష్యత్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భరోసా ఇచ్చారు. ప్రధాని మోదీ - చంద్రబాబు సారధ్యంలో ఏపీ మూడింతలు డెవలప్ అయ్యేలా ముందుకు వెళ్తామని ప్రకటించారు. పోలవరం .. అమరావతికి కేంద్రం ఇచ్చిన సాయం గురించి వివరించారు. ఏడు నెలల కాలంలోనే కేంద్రం ఏపీ కోసం వేల కోట్లు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉందని అమిత్ షా స్పష్టం చేసారు. 2024 లో కేంద్రంతో పాటుగా రెండు రాష్ట్రాల్లో విజయం సాధించిన ఎన్డీఏ.. ఈ ఏడాది ఢిల్లీలో విజయంతో మొదలు పెడుతుందని ధీమా వ్యక్తం చేసారు. అమిత్ షా హామీ ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్‌ను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ప్రారంభించారు. తిరుపతి రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను.. వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎన్డీఆర్ఎఫ్ ఉంటుందని అన్నారు. మనుషుల విపత్తు నుంచి కాపాడటానికి ఎన్డీఏ ముందు ఉంటుందని చెప్పారు. చంద్రబాబు, మోదీ జోడీల నాయకత్వం మూడింతల ప్రగతి మనం సాధిస్తామని చెప్పుకొచ్చారు. ఆరు నెలల్లో ఏపీకి మోదీ రూ. 3 లక్షల కోట్లు సాయం

# రేవంత్‌కు కీలక బాధ్యతలు

- ● దావోస్ నుంచి రాగానే రాహుల్ కీలక బాధ్యతలు
- ● ఢిల్లీ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్
- ● కాంగ్రెస్ గ్యారంటీల ప్రచార బాధ్యత రేవంత్‌కే
- ● 40 మందితో జాబితా విడుదల చేసిన కాంగ్రెస్

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ హైకమాండ్ బిగ్ టాస్క్ అప్పగించింది. దావోస్ టూర్ నుంచి వస్తూనే రేవంత్ ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలోకి దిగనున్నారు. ఢిల్లీలో ప్రచారం కోసం రేవంత్ ను కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఎంపిక చేసింది. మొత్తం 40 మందితో జాబితా విడుదల చేసింది. తాజాగా ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన రెండు కీలక హామీలను రేవంత్ పీసీసీ చీఫ్‌తో కలిసి ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో, గ్యారంటీల ప్రచార బాధ్యతలను రేవంత్ కు అప్పగించారు. ఢిల్లీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఆప్ తో పొత్తు లేకపోయినా అక్కడ గెలుపు పైన నమ్మకం పెట్టుకుంది. ఆప్ పైన ప్రజా వ్యతిరేకత ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక, బీజేపీ సైతం తమ వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు ఓటర్లకు తమ హామీలు గుప్పించారు. మేనిఫెస్టోలు ప్రకటించాయి. కాగా, కాంగ్రెస్ అయిదు ప్రధాన గ్యారంటీలనే ఎన్నికల ప్రచార అస్త్రాలుగా మార్చుకుంది. తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ ఢిల్లీ పీసీసీ చీఫ్ తో కలిసి తాము అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండ ర్

# అన్న క్యాంటీన్లు..అధ్వాన్నం

- ● అన్న క్యాంటీన్లపై సర్వే.. వెలుగులోకి సంచలన విషయాలు
- ● ప్రముఖ ఎన్నికల సర్వే సంస్థ పీపుల్స్ పల్స్ క్యాంటీన్లపై సర్వే
- ● రాష్ట్రంలోని 25 జిల్లాల్లో నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు
- ● క్యాంటీన్ల పనితీరుపై లబ్ధిదారుల పెదవి విరుపు
- ● సిబ్బంది నిర్లక్ష్యం,ఆహారంలో నాణ్యతాలోపం

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** అన్నా క్యాంటీన్లపై సర్వే.. వెలుగులోకి సంచలన విషయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వాటిలో అన్నా క్యాంటీన్ల నిర్వహణ ఒకటి. పేదల ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో ఆర్థిక భారం లెక్కచేయ కుండా ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లపై సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రముఖ ఎన్నికల సర్వే సంస్థ పీపుల్స్ పల్స్ రాష్ట్రంలోని 25 జిల్లాల్లో ఇటీవల నిర్వహించిన సర్వేలో ప్రజల అభిప్రాయాలను తీసుకున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో అన్నా క్యాంటీన్ల నిర్వహణలో అనేక లోపాలు వెలుగులోకి రాగా, సెంట్రల్ ఆంధ్రాలోని లబ్ధిదారులు క్యాంటిన్ల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తమైనప్పటికీ పర్యవేక్షణ, సమయ పాలన లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నట్లు పీపుల్స్ పల్స్ నివేదించింది. అన్నా క్యాంటీన్ల పర్యవేక్షణకు ప్రత్యేక డిపార్ట్మెంట్ లేకపోవడం కూడా ప్రభుత్వానికి ఆశించిన ప్రయోజనం కల్పించడం లేదని తేలింది.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వాటిలో అన్నా క్యాంటీన్ల నిర్వహణ ఒకటి. పేదల ఆకలి తీర్చాలనే సదుద్దేశంతో ఆర్థిక భారం లెక్కచేయకుండా ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యం, ఆహారంలో నాణ్యత లోపం, ప్రభుత్వం ఈ పథకానికి వెచ్చిస్తున్న నిధులపై తగిన ప్రచారం లేకపోవడం వల్ల ప్రభుత్వానికి రాజకీయంగా ఎలాంటి మేలు జరగడం లేదని పీపుల్స్ పల్స్ నివేదకలో తెలిపింది. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా, అన్నా క్యాంటిన్లను తొలుత ప్రారంభించారు. అయితే 2019లో అధికారం కోల్పోయిన తర్వాత అన్నా క్యాంటీన్లు మూతపడ్డాయి. కానీ, చాలా చోట్ల తెలుగుదేశం పార్టీ నేతలు తమ అధినేత

# తెలంగాణలోనూ కూటమి

- ● తెలంగాణలో కూటమి విస్తరణకు షా సానుకూలత
- ● ఢిల్లీ వేదికగా తుది నిర్ణయం తీసుకోవాలన్న షా
- ● చంద్రబాబు,పవన్ కళ్యాణ్‌తో అమిత్‌షా చర్చలు
- ● హెూంమంత్రి అమిత్‌షాకు విందు ఇచ్చిన సీఎం చంద్రబాబు
- ● విందుకు హాజరైన పురంద్రేశ్వరీ,బండి సంజయ్,పవన్

2



అమరావతి-నవభూమిబ్యూరో
ఏపీలో కూటమి తెలంగాణలోనూ కొనసాగనుంది. ఈ మేరకు ప్రతిపాదనలు తెర మీదకు వచ్చాయి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు ఏపీ సీఎం చంద్రబాబు విందు ఇచ్చారు. ఈ సమయంలో జరిగిన చర్చల్లో తెలంగాణలోనూ కూటమి విస్తరణపైన చంద్రబాబు, పవన్‌తో అమిత్ షా చర్చ చేసారు. ఇందుకు సానుకూల త కనిపించింది. దీంతో, మరోసారి ఢిల్లీ వేదికగా చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ అయినట్లు సమాచారం. తెలంగాణలో నూ కలుద్దాం ఏపీ పర్యటనకు వచ్చిన అమిత్ షాకు సీఎం చంద్రబాబు తన నివాసంలో విందు ఏర్పాటు చేసారు. డిప్యూటీ

# మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం

- ● భక్తుల ఆందోళన..అరుపులు కేకలతో పరుగులు
- ● పెద్ద సంఖ్యలో టెంట్లు దహనం..మంటలు అదుపు
- ● వంట చేస్తుండగా టెంట్‌కు మంటలు..సిలిండర్ల పేలుళ్లు
- ● దాదాపుగా 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిద

2




**ప్రయాగ్‌రాజ్-నవభూమిబ్యూరో:** మహాకుంభ మేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన టెంట్ల వద్ద ఒక్క సారిగా మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో, భక్తుల్లో ఆందోళన మొదలైంది. ఆందోళనతో భక్తులు అరుపులు.. పరుగులతో ఆ ప్రాంతం అంతా గందరగోళంగా మారింది. వెంటనే ఫైర్ సిబ్బంది అలర్ట్ అయ్యారు. మంటలను అదుపులోకి తెచ్చారు. పెద్ద సంఖ్యలో టెంట్లు దహనం అయ్యాయి. భక్తులు అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించారు. కోట్లాది మంది భక్తులు తరలి వస్తున్న కుంభమేళాలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాగ్ రాజ్ లోని తులసి మార్గ్ సెక్టార్ 19లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి టెంట్‌లో భోజనం వండుతుండగా మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇది అధికారికంగా ధృవీకరించలేదు. గ్యాస్

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్
సోమవారం
21 । జనవరి । 2025

# అర్హులందరికీ రేషన్ కార్డులు- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**హైదరాబాద్-నవభూమి** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని, కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి( తెలిపారు. కులగణన ఆధారంగా రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపారు. నిర్ణీత ధ్రువీకరణ తర్వాత అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అర్హత ప్రకారం పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కులగణన పరిధిలోకి రానివారు రేషన్ కార్డు కోసం ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తులను అందజేయవచ్చన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతరం సాగే ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.

## మహిళల ఖాతాల్లోకి రూ.12 వేలు.. ఈ నెల 26న తొలి విడత డబ్బు జమ, మంత్రి కీలక ప్రకటన



**హైదరాబాద్-నవభూమి** తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసిన సంగతి తెలిసిందే. మొత్తం నాలుగు విడతల్లో 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్ల మాఫీ సొమ్మును జమ చేశారు. తాజాగా.. పంట పెట్టుబడి సాయం రైతు భరోసా, రాష్ట్రంలోని నిరుపేద రైతు కూలీల కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేసేందుకు సిద్ధమైంది. ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఈ పథకాలు అమలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై తెలంగాణ మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. ఈ పథకం కింద ఏడాదికి రూ.12వేల ఆర్థిక చేయూత నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఆత్మీయ భరోసా పథకంపై అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించిన ఆమె.. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి పథకం లేదని అన్నారు. ఉపాధి హామీ కూలీల ఆధార్ నంబర్లను సరిగ్గా నమోదు చేయలేదని, డేటా ఎంట్రీలో జరిగిన పొరపాట్లను సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ నెల 26న తొలి విడతగా మహిళల అకౌంట్లలో రూ.6 వేలు జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకానికి అర్హులనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. సాంకేతిక కారణాలతో పేదలకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో అధికారులు సామాజిక స్పృహతో వ్యవహరించాలన్నారు. సాంకేతిక కారణాలతో పేదలకు నష్టం కలగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఈ పథకాన్ని విఫలం చేసే కుట్రకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి వ్యాఖ్యనించారు. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా సామరస్య పూర్వక వాతావరణంలో గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. కొన్ని జిల్లాల్లో ఉపాధి హామీ కూలీల ఆధార్ నంబర్లను సరిగా నమోదు చేయలేదని.. డేటా నమోదులో జరిగిన పొరపాట్లను సరిదిద్దేలా చర్యలు తీసుకోవాన్నారు. నల్గొండలో 99 మంది పంచాయతీ కార్యదర్శులు నెలల తరబడి ఎటువంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరయ్యారన్నారు. అందుకే వారి సర్వీస్ బ్రేక్ చేయాల్సి వచ్చిందని చెప్పారు. అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరైతే ఏ స్థాయి అధికారులైనా చర్యలు తప్పవని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## సంక్రాంతికి బ్లాక్‌బస్టర్ కొట్టిన టీజీఎస్‌ఆర్టీసీ.. ఏకంగా రూ.100 కోట్ల క్లబ్‌లోకి.. ఏపీ కంటే 10 రెట్లు..!?

**హైదరాబాద్-నవభూమి** ఈసారి సంక్రాంతి టీజీఎస్ ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. ఏకంగా వంద కోట్లకు పైగా ఆదాయంతో.. బ్లాక్ బస్టర్ కొట్టింది. గతేడాది కంటే.. అదనంగా ఆదాయం ఆర్జించి సూపర్ సక్సెస్ అయ్యింది. ఈసారి సంక్రాంతికి 5806 స్పెషల్ బస్సులు నడిపించగా.. సుమారు 112 కోట్లమేర ఆదాయం వచ్చినట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. గతేడాది అనుభవాలు, ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీజీఎస్ ఆర్టీసీ తీసుకున్న చర్యలు బాగానే కలిసొచ్చి.. కాసులు కురిపించాయి. సంక్రాంతి పండుగొచ్చిందంటే చాలు.. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద హీరోల సినిమాల సందడి కనిపిస్తుంటుంది. అందులోనూ ఇప్పుడు భారీ బడ్జెట్ సినిమాల జోరు నడుస్తుంది. కొన్ని సినిమాలు వంద నుంచి 5 వందల కోట్ల బడ్జెట్‌తో తీసి.. వేయి కోట్ల వసూళ్లు రాబడుతుంటే.. మరికొన్ని మాత్రం చిన్న బడ్జెట్‌తో తీసినా వంద కోట్ల క్లబ్‌లో చేరి.. బ్లాక్ బస్టర్ కొడుతున్నాయి. ఈ క్రమంలోనే.. ఈ సంక్రాంతి బరిలో టీజీఎస్ ఆర్టీసీ, ఏపీఎస్ ఆర్టీసీ నిలవగా.. టీజీఎస్ ఆర్టీసీ బ్లాక్ బస్టర్ కొట్టింది. భారీ ఆదాయంతో ఏకంగా వంద కోట్ల క్లబ్‌లో చేరిపోయింది. ఏపీతో పోలిస్తే.. సుమారు పది రెట్లు అధిక ఆదాయాన్ని ఆర్జించినట్టు తెలుస్తోంది. సంక్రాంతి పండుగ టీజీఎస్ ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. ప్రయాణికుల రద్దీని, గతేడాది అనుభవాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని.. వీలైనన్ని ఎక్కువగా స్పెషల్ సర్వీసులు నడపటంతో.. బాగానే గిట్టుబాటు అయ్యింది. దీంతో.. ఈసారి టీజీఎస్‌ఆర్టీసీకి ఏకంగా రూ.112.46 కోట్ల ఆదాయం వచ్చినట్టు చెప్తున్నారు. అయితే.. గతేడాదితో పోలిస్తే ఈసారి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను భారీగా పెంచింది. ఫలితంగా.. ఆదాయం కూడా అదే స్థాయిలో సమకూరినట్టు సమాచారం. ఇ2024 సంక్రాంతి పండుగ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ 4962 ప్రత్యేక బస్సులను నడపగా.. రూ.98.49 కోట్ల ఆదాయం వచ్చింది. కాగా.. ఈసారి 5806 ప్రత్యేక బస్సులను నడిపించగా.. ఏకంగా రూ.112.46 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అదనంగా మరో 844 ప్రత్యేక బస్సులను నడిపింటంటో.. మరో రూ.14 కోట్లు ఎక్కువగా వచ్చినట్టు ఆర్టీసీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. గత ఏడాది సంక్రాంతి 15వ తేదీన రాగా.. 10, 11, 12, 13, 14వ తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉంది. ఈసారి పండుగ 14న రాగా 9, 10, 11, 12, 13 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉందని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రయాణికుల సంఖ్య కూడా భారీగానే పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. సుమారు 6 లక్షల మంది ప్రయాణికులు.. సొంతూళ్లకు వెళ్లినట్లు చెప్తున్నారు. సొంతూళ్లకు వెళ్లి తిరిగి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ఈ నెల 19, 20 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులను నడిపిస్తుంది. 17, 18 తేదీల్లోనూ స్పెషల్ సర్వీసులను నడిపించినప్పటికీ అనుకున్నంత మంది ప్రయాణించలేదని అధికారులు చెప్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు టీజీఎస్ ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు నడిపించింది. కానీ.. తెలంగాణ కంటే ఏపీఎస్ ఆర్టీసీనే ఎక్కువ బస్సులను కేటాయించడంతో అక్కడి ప్రజలు ఏపీ బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ.. టీజీఎస్ ఆర్టీసీకే ఎక్కువ ఆదాయం సమకూరినట్టు సమాచారం. సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం స్పెషల్ సర్వీసులు నడిపిస్తున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ ముందునుంచే ప్రకటలు చేస్తూ.. ప్రయాణికులను ఆకర్షించే ప్రయత్నం చేసింది. ఏకంగా 5806 స్పెషల్ బస్సులు నడిపిస్తున్నట్టు ప్రకటనలు విడుదల చేసింది. ఇప్పటికే.. మహాలక్ష్మి పథకంలో భాగంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తుండగా.. ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయటంతో ప్రజలు టీజీఎస్ ఆర్టీసీవైపే మొగ్గు చూపారు. మరోవైపు.. పండుగ సందర్భంగా నడిపించిన స్పెషల్ బస్సుల్లో.. 50 శాతం అదనపు ఛార్జీలు కూడా వసూలు చేయటంతో.. ఆదాయం కూడా భారీగానే సమకూరింది. మొత్తంగా ఈ సంక్రాంతికి మాత్రం టీజీఎస్ ఆర్టీసీ వంద కోట్లకు పైగా ఆదాయంతో బ్లాక్‌బస్టర్ కొట్టిందన్నట్టు.

# ఇందిరమ్మ ఇండ్లకూ కటాఫ్.. ఇల్లున్నా సరే, వాళ్లందరికీ మళ్లీ ఛాన్స్.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..!



**హైదరాబాద్-నవభూమి** తెలంగాణలో నిరుపేదలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని కసరత్తులు పూర్తి చేస్తోంది. ఈ మేరకు క్షేత్రస్థాయిలో సర్వే కూడా పూర్తయినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. ప్రభుత్వం మరో కీలక ప్రకటన చేసింది. ఇందిరమ్మ ఇండ్లకు కూడా కటాఫ్ పెట్టిన ప్రభుత్వం.. 1994కు ముందు లబ్ది పొందిన వారు కూడా ఇప్పుడు మరోసారి దరఖాస్తు చేసుకునేలా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

తెలంగాణలో ప్రస్తుతం సర్వేల హడావుడి నడుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా.. ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రభుత్వం ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసాతో పాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేసిన విషయం తెలిసిందే. వీటి అమలు కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే.. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కోసం కూడా.. సర్వేలు నిర్వహించారు. ఇందులో భాగంగా.. రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక ప్రకటన చేసింది. మొదటి విడతలో.. ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యం కల్పించిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లకు కటాఫ్ ప్రకటించింది. ఇప్పటికే ఓసారి పేదల కోసం ప్రభుత్వం కట్టిచ్చే ఇంటిని పొందిన లబ్దిదారులు.. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటిని పొందేందుకు అర్హులు కాదని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. ఈ ప్రకటనకు ప్రభుత్వం మరో కీలక సవరణ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల కోసం.. 1994 సంవత్సరాన్ని కటాఫ్‌గా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సవరణతో.. 1994కు ముందు ప్రభుత్వ పథకంలో ఇంటిని పొందిన నిరుపేదలు కూడా.. ఇప్పుడు ఇందిరమ్మ పథకంలో మరోసారి ఇంటి కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని సర్కార్ నిర్ణయించినట్టు సమాచారం. ఆ కటాఫ్ సంవత్సరం తర్వాత (1995) నుంచి.. ప్రభుత్వం ద్వారా ఇళ్లు పొందిన లబ్ధిదారులు మాత్రం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అనర్హులవుతారని చెప్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే.. అప్పుడు సాచురేషన్ పద్ధతిలో ఇండ్లు మంజూరు చేశారు. కాగా.. 2004 నుంచి పదేళ్ల వ్యవధిలో తెలంగాణలో దాదాపు 19 లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చినట్టు సమాచారం. అయితే.. ఆ మధ్య కాలంలో ప్రభుత్వం ద్వారా ఇళ్లు పొందిన వారు.. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి మళ్లీ దరఖాస్తు చేసుకోవటానికి వీలు లేదని ప్రభుత్వం తేల్చేసింది.

ఈ పథకం కింద ఇల్లు పొందిన వారి పూర్తి వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నందున.. ఆ లబ్ధిదారులకు మళ్లీ ఇల్లు కేటాయించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆధార్ నెంబర్‌తో కూడా లబ్దిదారుల వివరాలను అనుసంధానించినందున వడపోత సులభంగా జరుగుతున్నట్టు అధికారులు చెప్తున్నారు. అయితే.. 1995కు పూర్వం అర్బన్ పర్మనెంట్ హౌసింగ్, రూరల్ పర్మినెంట్ హౌసింగ్ పేరుతో ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందేది. ఆ సమయం లబ్ది పొందిన ప్రజలకు గ్రామాల్లో పెంకుటిండ్లు నిర్మించి ఇచ్చారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఆవాస్ యోజన పేరుతో పేదల ఇంటికి ఆర్థిక సాయం అందించింది.

అయితే.. ఇలాంటి పథకాల్లో లబ్ధి పొందిన వారు ఇప్పుడు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పిస్తూ రేవంత్ రెడ్డి సర్కా కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆ ఇండ్లన్ని దాదాపు పెంకుటిళ్లే కావటం.. వాటికి 30 ఏళ్లు నిండటంతో అవి ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటంతో.. ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించినందున.. 1994కు ముందు ఇండ్లు పొందిన వారు కూడా అర్హులవనున్నారు. ఇప్పటికీ ఆ ఇండ్లల్లోనే ఉంటున్నవారికి.. దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించనున్నట్టు అధికారులు చెప్తున్నారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణ ఎప్పుడంటే..? మంత్రి పొంగులేటి బిగ్ అప్డేట్



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ కేబినెట్ విస్తరణపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నుంచి రాగానే క్యాబినెట్ విస్తరణ ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపే పూర్తి మంత్రివర్గం కొలువుదీరుతుందని అన్నారు. కాగా, వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది.

తెలంగాణ కేబినెట్ విస్తరణపై గత కొంత కాలంగా తీవ్ర చర్చ నడుస్తోంది. ప్రసుత్తం కేబినెట్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కలిపి 12 మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరుగురికి కేబినెట్‌లో చోటు కల్పించాల్సి ఉంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా.. మంత్రివర్గ విస్తరణ చేపట్టలేదు. ముఖ్యమైన హెూం, విద్యాశాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలు వినిపించేవి. నాలుగు రోజుల క్రితం కూడా సీఎం ఢిల్లీకి వెళ్లగా.. ఈసారి కేబినెట్ విస్తరణ పక్కా అనే వార్తలొచ్చాయి. అయినా అధిష్ఠానం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

ఈ నేపథ్యంలో కేబినెట్ విస్తరణ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపే కేబినెట్ విస్తరణ ఉంటుందని అన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్ సింగపూర్, దావోస్ పర్యటనలో ఉండగా.. ఆయన రాష్ట్రానికి రాగానే మంత్రివర్గ విస్తరణపై చర్చిస్తామని తెలిపారు. తాము చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని ఇటీవల హైకమాండ్ చెప్పిందని అన్నారు. చేసిన పనిని చెప్పుకోవడానికి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేసీ వేణుగోపాల్ తమను ప్రశ్నించినట్లు తెలిపారు. ప్రజల డబ్బు వృథా అవుతుందని.. అందుకే పబ్లిసిటీ చేయడం లేదని వివరణ ఇచ్చినట్లు వెల్లడించారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే నెలలో నిర్వహించే యోచనలో సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. అంటే ఆలోపే మరో నెల రోజుల వ్యవధిలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. ఇక మంత్రి పదవుల కోసం చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేందర్ రెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ నుంచి దానం నాగేందర్, ఎస్సీ కోటాలో గడ్డం వివేక్, వినోద్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, ఫిరోజ్ ఖాన్, బీసీ కోటాలో వాకటి శ్రీహరి తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. అయితే రెడ్డి సామాజిక వర్గంపై అదిష్టానం సీరియస్‌గా ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే సీఎం రేవంత్ సహా.. ముగ్గురు రెడ్లకు కేబినెట్‌లో చోటు కల్పించారు. కార్పోరేషన్ పదవుల్లోనూ పెద్దపీట వేశారు. అయినా మంత్రు పదవుల కోసం పోటీ పడుతుండటం పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం.

# నేడు పట్టాభిషేకం

(**1వపేజీ తరువాయి**)ప్రధాన అంశం కానున్నట్టు శనివారం ఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా అధ్యక్ష పదవి నుంచి తప్పు కుంటున్న జో బైడెన్ శనివారం పూర్తి సమయం తన కార్యాలయంలో గడిపారు. గత వారంలో జరిగిన తన వీడ్కోలు సమావేశంలో బైడెన్ ప్రసంగిస్తూ దేశంలో సంపన్నుల ప్రయోజనాలను కాపాడే వ్యక్తులు అధికారంలోకి రావడం వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.

**భారత్ పర్యటనపై ట్రంప్ యోచన!**

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ భారత్‌లో పర్యటించబోతున్నట్లు తెలుస్తున్నది. చైనాతో సత్సంబంధాలను పటిష్టపరచుకోవాలని ఆయన కోరుకుంటు న్నారని, అందుకే ఆయన పదవిని చేపట్టిన తర్వాత చైనాకు వెళ్లాలనుకుంటున్నారని సమాచారం. ఆయన భారత్‌లో పర్యటించడంపై కూడా తన సలహాదారుల వద్ద ప్రస్తావించి నట్లు తెలిసింది. విదేశాంగ మంత్రి జైశంకర్ గత నెలలో వాషింగ్టన్‌కు వెళ్లినపుడు ట్రంప్ బృందంతో ప్రాథమిక స్థాయి చర్చలు ప్రారంభమైనట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇదిలావుండగా, భారత్, ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్‌లతో కూడిన క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యమివ్వబోతున్నది. ఈ వేసవి కాలంలో అమెరికాకు రావాలని మోదీని ట్రంప్ ఆహ్వానించే అవకాశం కూడా కనిపిస్తున్నది.

**తొలి రోజే వందకు పైగా సంతకాలు**

అమెరికా అధ్యక్షుడిగా సోమవారం బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ తొలి రోజే వందకు పైగా అధికారిక ఉత్తర్వులపై (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు)పై సంతకం చేయనున్నారు. వీటిలో చాలావరకు ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలకు సంబంధించినవే ఉంటాయని తెలుస్తోంది. మొదటి రోజే రికార్డు స్థాయిలో అధికారిక ఉత్తర్వులపై సంతకం చేయనున్నట్టు శనివారం ఎన్‌బీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ వెల్లడించారు. అధ్యక్షుడు ఏకపక్షంగా తనకు సంక్రమించిన అధికారాలతో జారీ చేసే ఉత్తర్వులను ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లుగా వ్యవహరిస్తారు. దీనికి అమెరికన్ పార్లమెంట్ ఆమోదం అవసరం లేదు. వీటిని పార్లమెంట్ తిరస్కరించే అధికారం లేనప్పటికీ న్యాయస్థానంలో వీటిని సవాలు చేయవచ్చు.

# అన్న క్యాంటీన్లు..అధ్వాన్నం

(**1వపేజీ తరువాయి**)ఆశయం కొనసాగించాలనే ఉద్దేశంతో ప్రైవేటుగా అన్నా క్యాంటీన్లను నిర్వహించారు. ఇప్పుడు ప్రభుత్వం నడుపుతున్న క్యాంటీన్లను టీడీపీ నేతలు ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంటీన్లతో సరిపోల్చి చూస్తే ఎక్కువ శాతం అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలిపింది. అన్నా క్యాంటీన్లలో రూ.5కే భోజనం పెడుతున్నారని అక్కడి సిబ్బంది చెబుతున్నా, ప్రభుత్వం అద నంగా ఇస్తున్న మొత్తం ప్రజలకు తెలియడం లేదని తెలిపింది. దీనివల్ల రూ.5కే భోజనం ఇస్తున్నామని క్యాంటీన్ల సిబ్బంది కసురుకుంటు న్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి మూడు పూటలా భోజనానికి రూ.15తో పాటు ప్రభు త్వం అదనంగా రూ.75 చెల్లిస్తోంది. ఈ విషయంపై ఎవరికీ అవగాహన ఉండటం లేదు. దీంతో క్వాలిటీ తగ్గుతున్న నిర్వాహకులను ఎవరూ ప్రశ్నించలేకపోతున్నారు. అంతేకా కుండా ప్రభుత్వ పరంగా అన్నా క్యాంటీన్ల పర్యవేక్షణకు ఏ శాఖకు అధికారం లేకపోవడం, అధికారులు అస్సలు తనిఖీలు చేయకపోవడం వల్ల నాణ్యత లోపిస్తోందని చెబుతున్నారు. అన్నా క్యాంటీన్లలో భోజనం కింద అన్నంతో పాటు పప్పు, కూర, పచ్చడి పెడుతున్నా కూర కూడా పప్పు, సాంబారులానే ఉంటుందని లబ్ధిదారులు చెప్పినట్లు పీపుల్స్ పల్స్ తెలిపింది. అన్నా క్యాంటీన్లను తక్కువ ఆదాయం కలిగిన వారు చక్కగా వాడుకుంటున్నారనేది స్పష్టమైంది. అయితే ప్రభుత్వం తమ కోసం ఎంత ఖర్చు పెడుతున్నదీ తెలియకపోవడం వల్ల ప్రజలకు ప్రభుత్వంపై ఎలాంటి సానుకూల అభిప్రాయం కలగడం లేదని చెబుతున్నారు. అన్నా క్యాంటీన్లపై ప్రభుత్వం ఎక్కువ ప్రచారం చేయాల్సిన అవసరాన్ని సర్వే ఏజెన్సీ స్పష్టం చేసింది. అన్నా క్యాంటీన్ల కోసం ప్రభుత్వం రూ.200 కోట్లు వెచ్చిస్తోంది. దీనిపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు కూడా అవగాహన ఉండటం లేదని, సోషల్ మీడియా ద్వారా ఈ పథకంపై ఇంకా ఎక్కువ ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని సూచించింది. వాస్తవానికి రాష్ట్రంలో చాలా పట్టణాల్లో రూ.20 రూపాయలకు ఇడ్లీ, దోశ వంటి అల్పాహారం లభిస్తుంది. కానీ, అన్నా క్యాంటీన్లలో అల్పాహారం కోసం రూ.22 తీసుకుంటున్న నిర్వహణ సంస్థ మెరుగైన, నాణ్యమైన ఆహారం ఇవ్వడం లేదని సర్వే సంస్థ తెలిపింది.

## హైదరాబాద్‌లో ఐటీ పార్క్

(**1వపేజీ తరువాయి**)ఇంటర్నేషనల్ టెక్ పార్క్ రెండవ దశ పనులు ఈ ఏడాది ప్రారంభమై 2028నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే సింగపూర్ పర్యటనలో భాగంగా ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలో యంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది.

## రేవంత్‌కు కీలక బాధ్యతలు

(**1వపేజీ తరువాయి**)ఇస్తామని.. పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే బాధ్యత తదనేనని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేస్తున్నామని రేవంత్ చెప్పుకొచ్చారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఏపీ- తెలంగాణకు చెందిన పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి నియమిస్తోంది. తాజాగా పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకతో సహా మొత్తం 40 మంది వరకు ఉన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోనూ రేవంత్‌ను స్టార్ క్యాంపెయినర్ గా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించింది. ఇక, ఇప్పుడు ఢిల్లీలో గ్యారంటీల గురించి ప్రచారం చేయటంతో పాటుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని రాహుల్ నిర్దేశించారు. దీంతో, ఇప్పుడు ఢిల్లీ వేదికగా రేవంత్ పార్టీ కోసం ప్రచారం చేయనున్నారు.


## తెలంగాణలోనూ కూటమి

(**1వపేజీ తరువాయి**)సీఎం పవన్ తో సహా బండి సంజయ్, పురందేశ్వరి పలువు రు మంత్రులు ఈ విందుకు హాజరయ్యారు. ఈ సమయంలో పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయి. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తిరిగి కోలుకోవడానికి కేంద్రం ఉదారంగా సాయం చేయడం పట్ల అమిత్ షాకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పురోగతిని ఆయనకు వివరించారు. రాష్ట్రంలోని రాయల సీమ, ఉత్తరాంధ్ర బాగా వెనకబడిన ప్రాంతా లని, వాటిని అభివృద్ధి పథంలోకి తేవడానికి పోలవరం-బనకచర్ల అంతర్గత నదుల అనుసంధానం ప్రాజెక్టు ఎంతో కీలకమని ఆయనకు చంద్రబాబు చెప్పుకొచ్చారు. టార్గెట్ ఫిక్స్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా దీనికి సాయం చేయాలని కోరారు. విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఆయనకు వివరించి త్వరగా సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితి గురించి వారి మధ్య చర్చకు వచ్చింది. తెలంగాణలోనూ బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పనిచేయడంపై చర్చించారు. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలు అక్కడ జరగనుండటంతో ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్లాలనే అంశం పైన వీరి మధ్య చర్చ కు వచ్చినట్లు తెలుస్తోంది. గ్రేటర్ ఎన్నికల్లో కూటమి గా కొనసాగితే గెలుపు ఖాయమనే అంచనా వ్యక్తం అయినట్లు సమాచారం. దీంతో, తెలంగాణలో కూటమి కొనసాగింపు పైన ఢిల్లీ వేదికగా త్వరలో సమావేశమై నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. డీ లిమిటేషన్ పైనా ఇదే భేటీలో జమిలి ఎన్నికల ప్రస్తావన వచ్చినట్లు సమాచారం. అదే విధంగా జమిలికి ముందుగా మహిళా రిజర్వేషన్ కోసం పార్లమెంట్ సీట్ల పెంపు.. ఎన్డీఏ సమన్వయం గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఏపీలో వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి చేరికలు.. రాజ్యసభ స్థానాల అంశం పైన ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చిందని చెబుతున్నారు. అదే విధంగా ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షాను చంద్రబాబు కోరారు. ఆయన తప్పనిసరిగా ఇవ్వాల్సిన వ్యక్తి అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాను దానిపై ఒక లేఖను కూడా ఇచ్చానని పురందేశ్వరి ఆయనకు చెప్పారు. ఇక.. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇవాళ గన్నవరంలో ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ క్యాంప్‌లను అమిత్ షా ప్రారంభిస్తారు.

## ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(**1వపేజీ తరువాయి**)అందించారని తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి రూ.11,440 కోట్లు సాయం కింద కేంద్రం కేటాయించిందని గుర్తు చేసారు. స్టీల్ ప్లాంట్ విషయంలో ఆంధ్రులు ఆత్మగౌరవం ముడి పడి ఉందని చెప్పిన షా... సున్నితమైన అంశంలో కేంద్రం ప్రజలకు భరోసా ఇచ్చిందన్నారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్రం నిధులు ఇచ్చిందని చెప్పారు. 27 వేల కోట్ల మేర నిధులు మంజూరు చేసామని వివరించారు. రైల్వే జోన్ పట్టాలెక్కిందని చెప్పుకొచ్చారు. పోలవరం నిర్మాణం పూర్తి చేసి 2028 నాటికి నీరు ఇచ్చి తీరుతామని ప్రకటించారు. రూ. 2 లక్షల కోట్లతో విశాఖ గ్రీన్ ఎనర్జీకి కేటాయించామని వెల్లడించారు. లక్షా 20 వేల కోట్లతో జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అమిత్ షా పని తీరును అందరూ ఆదర్శంగా తీసుకో వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా.. సారధ్యంలో ఎన్నో విపత్తులను ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు. పవన్ ప్రశంసలు సిబ్బందికి అవసరమైన అన్ని వనరులు ప్రభుత్వం పరంగా అందించారని వెల్లడించారు. టెర్రరిస్టు, నక్సలైటు, ఇతర సమస్యలను అమిత్ షా బాగా పరిష్కరించారని ప్రశంసించారు. అమిత్ షా సారధ్యంలో దేశంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని చెప్పారు. వెంటిలేటర్ పై ఉన్న ఏపీని కేంద్రం సహకారంతో బెడ్ మీదకు తీసుకు వచ్చిందన్నారు. ఎన్టీఆర్‌ఎఫ్ సేవలు మనకు ఎంతో ముఖ్యమైనవని పవన్ పేర్కొన్నారు. ఎల్జీ ఫార్మా ప్రమాదం, విజయ వాడలో వరదల సమయంలో వారు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



(**1వపేజీ తరువాయి**)సిలిండర్లలో పేలుళ్లు సంభవించడంతో టెంట్లను మంటలు చుట్టుముట్టి పెద్ద ఎత్తున నల్లటి పొగతో ఎగసిపడ్డాయి. దాదాపుగా 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. ఒక్క సారిగా మంటలు ఎగిసిపడటంతో భక్తులు ఆందోళనకు గురయ్యారు. అయితే, ఎవరికీ ఎలాంటి నష్టమూ జరగలేదు. పూసల దండలు అమ్ముకునే యువతి అందానికి దాసోహం" ఈ నెల 13న ప్రారంభమైన మహాకుంభ మేళా కు ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 8 కోట్ల మంది వరకు పుణ్య స్నానాలు చేసినట్లు తెలుస్తోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసారు. భక్తులు, స్వామిజీల కోసం ప్రత్యేకంగా టెంట్లు కేటాయించారు. ప్రస్తుతం అక్కడే సిలిండర్ పేలుడుతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భక్తులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మంటలు అదుపులోకి వచ్చాయని జిల్లా అధికారులు ప్రకటించారు.



## ప్రభుత్వ స్కూల్‌లో టీచర్స్ రొమాన్స్.. వీడియో వైరల్‌తో సస్పెండ్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఇద్దరు టీచర్లు ప్రభుత్వ స్కూల్‌లో రొమాన్స్‌లో తేలియాడారు. వారిద్దరూ ముద్దులు పెట్టుకుని, కౌగిలించుకుని అసభ్యకరంగా ప్రవర్తించారు. వారి చర్యలకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేశారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అజోలియా ఖేడా గ్రామంలోని సలేరాలో ఉన్న ప్రభుత్వ సీనియర్ సెకండరీ



పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. సోషల్ సైన్స్ టీచర్ అరవింద్‌నాథ్ వ్యాస్, ఒక మహిళా ఉపాధ్యాయురాలితో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నాడు. దీంతో ఆ ప్రభుత్వ స్కూల్లో వారిద్దరూ పలుమార్లు సరస శృంగారాల్లో మునిగిపోయారు.కాగా, గత ఏడాది డిసెంబర్‌లో ఆ ఇద్దరు టీచర్లు కౌగిలించుకుని, ముద్దులు పెట్టుకుని అసభ్యకర చర్యలకు పాల్పడ్డారు. ఈ వీడియో క్లిప్ తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ ఉపాధ్యాయుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు స్పందించారు. ప్రభుత్వ స్కూల్‌లో రొమాన్స్‌లో తేలియాడిన ఆ ఇద్దరు టీచర్లను సస్పెండ్ చేశారు.

## ఆలయంలోని విగ్రహాల చోరీపై వ్యక్తి ఫిర్యాదు.. అతడే దొంగ అని తేల్చిన పోలీసులు



**లక్నో-నవభూమి:** ఒక ఆలయంలోని దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయి. ఆ గుడి బాధ్యతలు చూసే వ్యక్తి దీని గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అయితే ఫిర్యాదు చేసిన వ్యక్తి మరికొందరితో కలిసి దేవుడి విగ్రహాలను దొంగిలించినట్లు తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. పడ్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతంలో పురాతన రామాలయం ఉంది. వంశీదాస్ అనే వ్యక్తి గత మూడేళ్లుగా ఆ గుడి నిర్వహణను పర్యవేక్షిస్తున్నాడు. ఆలయంలోని పురాతన దేవుడి విగ్రహాలు చోరీ అయ్యాయని జనవరి 14న పోలీస్ స్టేషన్‌లో అతడు ఫిర్యాదు చేశాడు. రాముడు, సీత, లక్ష్మణుడి విగ్రహాలు మాయమయ్యాయని చెప్పాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా, ఆలయంలోని దేవుడి విగ్రహాల చోరీపై ఫిర్యాదు చేసిన వంశీదాస్ వాటిని దొంగిలించినట్లు దర్యాప్తులో తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. జనవరి 18న అతడితోపాటు లవ్‌కుష్ పాల్, కుమార్ సోని, రామ్ బహదూర్ పాల్‌ను అరెస్ట్ చేశారు. వారు దొంగిలించి దాచిన దేవుడి విగ్రహాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఆలయ యాజమాన్యం అంశంలో గురువు మహారాజ్ జైరామ్, సాతువా బాబాతో వంశీదాస్‌కు చాలా కాలంగా వివాదం ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఆలయ ఆస్తిని జైరామ్ దాస్ తన మేనల్లుడికి బదిలీ చేయడం గురించి అతడికి తెలిసిందని చెప్పారు. దీంతో మరో ముగ్గురితో కలిసి దేవుడి విగ్రహాలు దొంగిలించి వాటిని అమ్మేందుకు వంశీదాస్ కుట్రపన్నినట్లు దర్యాప్తులో తెలిసిందని పోలీస్ అధికారి వెల్లడించారు.

## ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా మహాకుంభ మేళా : ప్రధాని నరేంద్ర మోదీ



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** మహాకుంభ మేళా ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్'రేడియో కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని.. అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు.ఈ సందర్భంగా జనవరి 25న జరుపుకునే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైందని.. ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతుందని తెలిపారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులకు తలవంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి.. పటిష్ఠం చేస్తుందన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ.. నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అలాగే, అయోధ్య రామమందిరం వార్షికోత్సవంపై వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఈ నెల చివరి ఆదివారం రోజున రిపబ్లిక్ డే నేపథ్యంలో మూడో ఆదివారం రోజున మన్ కీ బాత్ 118వ ఎపిసోడ్ ప్రసారమైంది.

## వ్యక్తిని చెంపపై కొట్టి, కాలితో తన్నిన ట్రాఫిక్ పోలీస్.. వీడియో వైరల్



**భోపాల్-నవభూమి:**ఒక వ్యక్తిపై ట్రాఫిక్ పోలీస్ జులుం ప్రదర్శించాడు. అతడ్ని లాగి కిందపడేశాడు. పైకి లేచిన ఆ వ్యక్తి చెంపపై కొట్టాడు. కాలితో తన్నాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ ట్రాఫిక్ పోలీస్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. ఆనంద్ నగర్ కూడలి వద్ద గవర్నర్ కాన్వాయ్ వెళ్తుండగా ఒక వ్యక్తి రోడ్డు పక్కగా నిల్చొన్నాడు. అక్కడున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అతడ్ని చూసి ఆగ్రహం చెందాడు. పరుగున ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నాడు. అతడ్ని లాగి కిందపడేశాడు. పైకి లేచి నడిచి వెళ్తున్న ఆ వ్యక్తిని కాలితో తన్నడంతోపాటు అతడి చెంపపై కొట్టాడు.కాగా, ఒకరు మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అకారణంగా ఆ వ్యక్తిపై దాడి చేసిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) దీనిపై స్పందించారు. ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు. ఎవరిది తప్పో అన్నది తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తామని చెప్పారు.

## మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం.. పేలిన సిలిండర్.. 25 గుడారాలు దగ్ధం..!



**న్యూఢిల్లీ-నవభూమి:**యూపీలో కోలాహలంగా సాగుతున్న మహా కుంభమేళాలో ఒక్కసారిగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కుంభమేళాకు వచ్చిన భక్తులు వేసుకున్న గుడారాల్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ పేలటంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గుడారాలన్నీ పక్కపక్కనే ఉండటంతో.. ప్రమాదంలో సుమారు 25 టెంట్ల వరకు కాలి బూడిదైనట్టు తెలుస్తోంది. అయితే... ఈ ప్రమాదంలో ఎవరికైనా ఏమైనా జరిగిందా.. అందరూ క్షేమంగానే ఉన్నారా అన్నది తెలియాల్సి ఉంది.యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భక్తుల గుడారాల్లో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మంటల దాటికి గుడారాలు కాలిబూడిదయ్యాయి. ఎగిసిపడిన మంటలను చూసి.. భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు. మిగతా శిబిరాల నుంచి భక్తులు బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మంటలు అదుపు చేశారు.అయితే.. ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలోని సెక్టార్-5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి గుడారంలో భోజనం వండుతుండగా.. ప్రమాదవశాత్తు సిలిండర్ పేలటంతో.. ప్రమాదం సంభవించినట్టు తెలుస్తోంది. గ్యాస్ సిలిండర్ పేలటంతో.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో.. గుడారాలను మంటలు చుట్టుముట్టి అగ్ని కీలకల ఎగిసిపడ్డాయి. పెద్ద ఎత్తున నల్లటి పొగ వ్యాపించింది.ఈ ప్రమాదంలో 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు సమాచారం. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. గుడారాలన్నీ పక్కపక్కనే ఉండటంతో.. మంటలు అన్ని వైపులా విస్తరించాయి. దీంతో.. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో వేసిన గుడారాల్లో ఈ మంటలు చెలరేగాయి. ఘటన జరిగిన ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి.ప్రమాదానికి సంబంధిత వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. అయితే.. ప్రమాదం జరిగిన చోట.. వందలకొద్దీ గుడారాలు ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది. కాగా.. ఈ మంటలు పక్కనున్న గుడారాలుకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంధి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు.. ఈ ప్రమాదంలో ఎవరికైనా గాయాలు జరిగాయా.. ఎంత నష్టం వాటిల్లింది అన్న విషయాలపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఘటన స్థలికి యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని.. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.ఇదిలా ఉంటే... యూపీ ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం.. ఆదివారం (జనవరి 19న) రోజు ఉదయం 8 గంటల వరకూ సుమారు 17 లక్షలకు పైగా యాత్రికులు మహాకుంభమేళాను సందర్శించినట్టు తెలుస్తోంది.

## ఒక్క అరటి పండు రూ.100.. మన హైదరాబాద్‌లోనే! విదేశీయుడికి వింత అనుభవం..!



**హైదరాబాద్-నవభూమి:** భారత పర్యటనకు వచ్చిన ఓ రష్యా యువకుడు.. హైదరాబాద్‌లో అడుగుపెట్టాడు. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తూ అటుగా వస్తోన్న ఓ తోపుడు బండిపై అరటి పండ్లు అమ్ముకునే వ్యక్తిని ఆపి వాటి ధర గురించి అడిగాడు. ఆ వ్యాపారి చెప్పిన ధరకు అతడి మైండ్ బ్లాంక్ అయ్యింది. ముందు తానే పొరబడ్డానని అతడు అనుకున్నాడు. కానీ, తర్వాత క్లారిటీ కోసం అడిగితే.. అదే చెప్పడంతో తాను కొనలేనని చెప్పి వెళ్లిపోయాడు.


అరటిపండ్లు సాధారణంగా డజన్లు లేదంటే కిలోల లెక్కన కొనుగోలు చేస్తుంటాం. డజను మహా అయితే ఓ రూ.60-70 వరకు ఉంటుంది. అరుదుగా లభించే చక్కర కేళీ వంటివి రూ.100పైనే ఉంటాయి. అలాంటిది ఒక అరటి పండు రూ.100 అంటే నమ్ముతారా? ఇది నమ్మశక్యంగా లేకపోయినా భారత పర్యటనకు వచ్చిన ఓ విదేశీ యాత్రికుడికి ఇలాంటి అనుభవం ఎదురైంది. పోనీ ఓ సూపర్ మార్కెట్ లేదా సేంద్రీయ ఉత్పత్తుల దుకాణంలో అనుకునేరు.. అదీ మన హైదరాబాద్ నగరంలోని ఓ తోపుడు బండిపై!. హగ్ అనే రష్యన్ యువకుడు రోడ్డుపక్కన నడుచుకుంటూ వెళ్తూ.. తోపుడు బండిపై అరటిపళ్లు అమ్ముతున్న వ్యక్తి దగ్గరికి వచ్చాడు. ఓ అరటి పండు ఎంత అని అతడు అడిగితే.. ఆ వ్యక్తి రూ.100 అని సమాధానమిచ్చాడు. అతడు చెప్పింది తాను సరిగ్గా వినలేదేమోనని భావించిన అతడు మరోసారి ధర ఎంత అని అడిగాడు. ఈసారి కూడా అతడు అలాగే చెప్పడంతో షాకయ్యాడు. డజను అనుకుని ఉంటాడని.. ఒక అరటి పండు చూపించినా మళ్లీ ఆ వ్యాపారి రూ.100 అని చెప్పాడు. దీంతో ఆశ్చర్యపోయిన హగ్.. అంత ధర చెల్లించలేనంటూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అంతేకాదు, యూకేలో కూడా ఇంత రేటు ఉండదని, ఒక్క పౌండ్ (అంటే భారత కరెన్సీలో రూ.100)కు 8 వస్తాయని అనుకున్నాడు.

## ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్.. ఇక ప్రీమియం ట్రైన్లలో ప్రయాణానికి గ్రీన్‌సిగ్నల్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు చెప్పింది. రైల్వే మంత్రిత్వ శాఖ లీవ్ ట్రావెల్ కన్సెషన్ ను విసర్తిస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ప్రభుత్వ ఉద్యోగులు 385 ప్రీమియం ట్రైన్లలో ప్రయాణించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో వందే భారత్, హమ్‌సఫర్, తేజస్, రాజధాని, శతాబ్ది, దురంతో రైలు ఉన్నాయి. ప్రస్తుతం 136 వందే భారత్ రైళ్లు, 97 హమ్‌సఫర్, ఎనిమిది తేజస్ రైళ్లు, రాజధాని, శతాబ్ది, దురంతో వంటి 144 రైళ్లు ఉండగా.. వీటిలో ప్రయాణం చేయవచ్చని చెప్పింది. రాజధాని, శతాబ్ది, దురంతో కేటగిరీలోని 144 ప్రస్తుత రైళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే విలాసవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నారు. తాజాగా నిర్ణయంతో దేశంలోని అన్ని జోన్లలోని 385 రైళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఎల్‌టీసీ కింద ప్రయాణానికి టికెట్లను బుక్ చేసుకునేందుకు వీలుంటుంది.ఉద్యోగులు ఎల్‌టీసీ కింద స్వస్థలాలు, దేశంలోని ఏదైనా గమ్యస్థానానికి ప్రయాణం చేయొచ్చు. వందే భారత్, తేజస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లలో తక్కువ, మధ్యస్థ దూరంగా ఉండే ప్రయాణాలకు లెవల్ 11 వరకు ఉన్న ఉద్యోగులు చైర్‌కార్ ప్రయాణాలు చేయవచ్చు. లెవల్ 12 అంతకంటే ఎక్కువ స్థాయి ఉద్యోగులు ఈ రైళ్లలో ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ప్రయాణానికి అర్హులు. లెవల్ 12, అంతకంటే ఎక్కువ స్థాయి ఉద్యోగులు సుదూర ప్రయాణాలకు ఏసీ సెకండ్ క్లాస్‌లో ప్రయాణం చేయవచ్చు. లెవల్ 6 నుంచి 11 వరకు ఉన్న ఉద్యోగులు ఏసీ సెకండ్ క్లాస్‌లో.. ఇక లెవల్ 5.. అంతకంటే తక్కువ స్థాయి ఉద్యోగులు ఏసీ థర్డ్ క్లాస్‌లో ప్రయాణాలు చేయొచ్చని వివరించింది. ఇదిలా ఉండగా లీవ్ ట్రావెల్ కన్సెషన్ (%ుుజ%) ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు సంవత్సరాల వ్యవధిలో దేశంలోని ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. ఇందులో రాయితీ ఇస్తారు. ఉద్యోగులు ప్రతి రెండేళ్లకోసారి స్వస్థలాలు, దేశంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు.

## తనను రక్షించేందుకు వెళ్లే సైఫ్ దాడికి గురయ్యాడు.. కన్నీళ్లు పెట్టిస్తున్న కరీనా మాటలు!



**న్యూఢిల్లీ-నవభూమి:**బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్‌పై గురువారం రోజు దాడి జరగగా.. తాజాగా ఈ ఘటనపై ఆయన భార్య కరీనా కపూర్ స్పందించింది. ముఖ్యంగా ముంబయి పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో షాకింగ్ విషయాలు వెల్లడించింది. సైఫ్ తన కుమారుడు జెహ్(జెహంగీర్) ను కాపాడబోయే.. దాడికి గురయ్యాడని చెప్పుకొచ్చింది. నిందితుడు పదే పదే సైఫ్‌పై కత్తితో దాడి చేయడం చూసి తాను చాలా భయపడిపోయినట్లు వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్‌పై గురువారం రోజు ఉదయం ఓ ఆగంతకుడు దాడి చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ కేసు గురించి అనేక మంది స్పందించారు. ముఖ్యంగా ఘటన సమయంలో అక్కడే ఉన్న పని మనుషుల నుంచి ఆస్పత్రికి తీసుకెళ్లిన ఆటో డ్రైవర్, లీలావతి ఆసుపత్రి వైద్యులు అందరూ మాట్లాడారు. కానీ సైఫ్‌పై దాడి జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న ఆయన భార్య కరీనా కపూర్ మాత్రం స్పందించలేదు. తాజాగా ఈమె పోలీసులకు తన వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సైఫ్ అతడిని కాపాడబోయే దాడికి గురైనట్లు చెప్పింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.ముంబయి పోలీసులకు కరీనా కపూర్ ఇచ్చిన వాంగ్మూలంలో.. నిందితుడు చాలా దూకుడుగా వ్యవహరించాడని తెలిపింది. ఎవరికీ తెలియకుండా ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు ముందుగా తమ చిన్న కుమారుడు జహంగీర్ (జెహ్) గదిలోకి ప్రవేశించాడని.. ఆ విషయం గుర్తించిన పని మనిషి కేకలు వేయగా ఆ విషయం తమకు తెలిసినట్లు వెల్లడించింది. పని మనుషులతో సహా తనను రక్షించేందుకు సైఫ్ ఈ విషయంలో జోక్యం చేసుకున్నాడని కరీనా కపూర్ వివరించింది.

ముఖ్యంగా నిందితుడు ఆ సమయంలో తన చిన్న కుమారుడు జహంగీర్ వద్దకు రాకుండా అడ్డుకునే క్రమంలోనే ఆరు కత్తి పోట్లకు గురయ్యాడని స్పష్టం చేసింది. నిందితుడు సైఫ్‌ను పదే పదే పొడుస్తుంటే కన్నీళ్లు ఆగలేవని వెల్లడించింది. నిందితుడు పారిపోయిన వెంటనే సైఫ్‌ను ఆస్పత్రికి తరలించేందుకు తాము ప్రయత్నించినట్లు పేర్కొంది. దాడి తర్వాత పారిపోయిన నిందితుడు ఇంట్లోంచి ఎలాంటి విలువైన వస్తువులను దోచుకెళ్లలేదని కూడా కరీనా తెలిపింది.అయితే ఈ ఘటనపై అనేక మంది వాంగ్మూలం తీసుకుంటున్న పోలీసులు... ఇంకా సైఫ్ అలీఖాన్ నుంచి వాంగ్మూలం తీసుకోలేదు. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత మెరుగయ్యాకే ఆయనను కలిసి వాంగ్మూలం తీసుకుంటామని చెబుతున్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్న సైఫ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని లీలావతి ఆస్పత్రి వైద్యులు చెబుతున్నారు. ఇన్ఫెక్షన్ సోకుకుండా ఉండేందుకే ఆయన వద్దకు ఎవరినీ ఎక్కువగా అనుమతించడం లేదని కూడా స్పష్టం చేశారు. మరికొద్ది రోజుల్లోనే సైఫ్ డిశ్చార్జ్ అవుతారని కూడా చెప్పుకొచ్చారు.మరోవైపు ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నిందితుడి ఇంకా వెతుకుతూనే ఉన్నారు. సీసీటీవీ కెమెరాల్లో చూసిన వ్యక్తి అసలు నిందితుడు కాదని.. సైఫ్ ఇంటి వద్ద అసలు నిఘా కెమెరాలే లేవని గుర్తించినట్లు వెల్లడించారు. కేసును దర్యాప్తు చేస్తున్నామని.. నిందితుడిని పట్టుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు.

## గంగా నదిలో పడవ బోల్తా.. ముగ్గురు మృతి, నలుగురు గల్లంతు



**పాట్నా:-నవభూమి:**గంగా నదిలో పడవ బోల్తా పడింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. మరో నలుగురు గల్లంతయ్యారు. రెస్క్యూ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గల్లంతైన వారి కోసం నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. బీహార్‌లోని కతిహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం 17 మందితో కూడిన పడవ అమ్దాబాద్ ప్రాంతంలోని గోలాఘాట్ సమీపంలో గంగా నదిలో బోల్తా పడి మునిగింది. అప్రమత్తమైన కొందరు ఈదుకుంటూ నది ఒడ్డుకు చేరుకున్నారు.కాగా, పడవ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు.

నదిలో పడిన పది మందిని రక్షించారు. ఈ సంఘటనలో ముగ్గురు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు మృతులను 60 ఏళ్ల పవన్ కుమార్, 70 ఏళ్ల సుధీర్ మండల్‌గా గుర్తించినట్లు చెప్పారు. మరణించిన మరో వ్యక్తిని ఇంకా గుర్తించలేదన్నారు.మరోవైపు పడవ బోల్తాపడిన ఘటనలో నలుగురు వ్యక్తులు గంగా నదిలో గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. వారి కోసం సహాయక, గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పడవలో ఎక్కువ మంది ప్రయాణించడం వల్లనే బోల్తా పడి మునిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. పడవ ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ మనేష్ కుమార్ మీనా వెల్లడించారు.

## కోల్‌కతా ఆర్జీకర్ మెడికల్ కాలేజీ డాక్టర్ హత్యాచార కేసు.. కోర్టు సంచలన తీర్పు




**న్యూఢిల్లీ-నవభూమి:**కొన్ని నెలల క్రితం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన కోల్‌కతా డాక్టర్ హత్యాచార ఘటనలో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చుతూ తాజాగా కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం కీలక తీర్పును ఇచ్చింది. అయితే ఈ కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌కి ఈనెల 20వ తేదీన శిక్ష ఖరారు చేయనుంది.

కోల్‌కతా ఆర్జీకర్ మెడికల్ కాలేజీ డాక్టర్ హత్యాచార కేసు.. కోర్టు సంచలన తీర్పు

గతేడాది ఆగస్ట్ 9వ తేదీన పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ ఆస్పత్రిలో అర్ధరాత్రి జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఘటన.. కొన్ని నెలల పాటు యావత్ దేశాన్ని తీవ్రంగా కుదిపేసింది. ఈ ఘటనతో కోల్‌కతాలోని జూనియర్ డాక్టర్లు మాత్రమే కాకుండా.. దేశవ్యాప్తంగా జూడాలు తీవ్ర ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. ఈ ఘటనకు కారణమైన దోషులను వీలైనంత త్వరగా పట్టుకుని శిక్షించాలని డిమాండ్లు చేస్తూ.. దీక్షలు, నిరసనలు చేశారు. ఈ క్రమంలోనే ఈ కేసును మొదట కోల్‌కతా పోలీసులు విచారణ జరపగా.. ఆ తర్వాత కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే సంజయ్ రాయ్‌ని ప్రధాన నిందితుడిగా పేర్కొనగా.. ఆర్జీకర్ మెడికల్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ సహా పలువురిని నిందితులుగా చేర్చారు.ఈ క్రమంలోనే తాజాగా ఈ కేసులో కోల్‌కతా సీల్దా కోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. ఈ నేపథ్యంలోనే అతడికి సోమవారం రోజున శిక్షను ఖరారు చేయనున్నట్లు తెలిపింది. ఇక ఈ కేసులో ప్రత్యేక కోర్టుకు సీబీఐ ఛార్జిషీట్ సమర్పించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జిషీట్‌లో చేర్చింది. అయితే జూనియర్ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం జరిగినట్లు ఛార్జిషీటులో సీబీఐ ఎక్కడా ప్రస్తావించలేదు. ఆస్పత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్‌ని.. ఆగస్టు 10వ తేదీన కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు.

మరోవైపు.. ఈ కేసులో మరికొంత మందిని కూడా అరెస్ట్ చేశారు. ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్.. తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇంఛార్జ్ అభిజిత్ మండల్ కూడా అరెస్ట్ అయ్యారు. సాక్ష్యాలు తారుమారు చేశారన్న ఆరోపణలపై వారు అరెస్ట్ కాగా.. తర్వాత వారికి ప్రత్యేక కోర్టులో బెయిల్ వచ్చింది. వారు అరెస్ట్ అయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జిషీట్‌ను ఫైల్ చేయడంలో విఫలం కావడంతో వారికి బెయిల్ లభించింది.



## స్వాతంత్య్రం తర్వాత తొలిసారి.. నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం



రాంచీ- నవభూమి:దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు దాటిన తర్వాత జార్కండ్‌లోని నాలుగు జిల్లాలకు తొలిసారి రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్దేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలు మార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్ట్ కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది.కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి, సిమ్దేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార?ండ్ రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్ట్ సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కిలోమీటర్లు, గుమ్లా నుంచి సిమ్దేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు.మరోవైపు ఒడిశా, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత ఏడాది ఆగస్ట్‌లో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## 22ఏ భూములపై మూడుముక్కలాట!

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో జాతరలు, ఉత్సవాలు జరిగేటప్పుడు మూడుముక్కలాట తప్పకుండా ఉండేది. ఇప్పుడది కాసినో రూపంలో డబ్బున్న వారి ఆటగా మారిందనుకోండి. అమాయకులైన గ్రామీణ ప్రజలు ఆ మూడుముక్కలపై ఆశతో పందెం కాసి, జేబులు ఖాళీ చేసుకొనేవారు. ఈ మూడుముక్కలాట అనే పదం జగన్ ఐదేళ్ల పాలనలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో మారుమోగి పోయింది. కానీ 2015 నుంచి రాష్ట్ర రెవెన్యూ, దేవాదాయ, రిజిస్ట్రేషన్ శాఖలు రాష్ట్రంలోని రైతులతో సెక్షన్ 22-ఏ పేరుతో మూడుముక్కలాట ఆడుతున్నాయి. ఆ శాఖలు ప్రజలను తమ కార్యాలయాల చుట్టూ నెలలు, సంవత్సరాల తరబడి తిప్పుతూ మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నాయి.అదెలాగంటే... ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి రిజిస్ట్రేషన్‌లు జరగకుండా సెక్షన్ 22-ఏ కింద ఆ భూముల వివరాలు సబ్ రిజిస్ట్రార్‌కు పంపితే, వాటిని సబ్ రిజిస్ట్రార్లు నిషేధిత జాబితాలో ఉంచి, రిజిస్ట్రేషన్లు చేయరు. ఇది ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఏర్పాటు చేసిన రక్షణ. రెవెన్యూ, దేవాదాయ శాఖ వారు ఆ సర్వే నెంబర్ల జాబితా పంపినపుడు చేసిన తప్పులకు ఇప్పుడు రైతులు బిచ్చగాళ్ళు మాదిరి ఆ ఆఫీసుల చుట్టూ, కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అధికారులు చేసిన తప్పులకు రైతులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. ఇది గత తొమిదేళ్లుగా సాగుతున్న ప్రహసనం.ప్రభుత్వ భూములు అంటే... రోడ్లు, చెరువులు, శ్మశానాలు, ప్రభుత్వ ఇళ్ల స్థలాలు, సాగుకోసం ఇచ్చిన 'డి' పట్టా భూములు, అలాగే ల్యాండ్ సీలింగ్ చట్టం కింద తీసుకున్న భూముల వివరాలను గ్రామాల వారీగా, మండలాల వారీగా సబ్ రిజిస్ట్రార్లకు పంపారు తహశీల్దార్లు. అలా పంపేటప్పుడు చాలా తప్పులు చేశారు. అదెలాగంటే ఒక సర్వే నంబర్‌లో కొంత భూమిని ఇళ్ల స్థలాల కోసం, లేదా రోడ్డు కోసం ప్రభుత్వం తీసుకున్నప్పుడు ఆ భూముల వివరాలు సబ్ డివిజన్ చేసి పెట్టాలి. అలా చేయకుండా మొత్తం సర్వే నెంబర్‌ను పేర్కొనడం వల్ల, ఆ సర్వే నంబర్‌లో ఇంకా భూమి కలిగిన ఇతర రైతులు వారి అవసరాల కోసం అమ్మదలిచినపుడు... రెవెన్యూశాఖ వారు మీ భూమిని 22%-%ఏలో పెట్టారు కాబట్టి రిజిస్ట్రేషన్ చేయడానికి కుదరదు అని చెబుతున్నారు సబ్ రిజిస్ట్రార్లు. అలాగే బ్యాంకు అధికారులు ఆ భూమికి రైతులకు లోన్లు ఇవ్వం అని చెబుతున్నారు. తప్పు చేసిన రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లిన రైతులు/భూ యజమానులు... అయ్యా! ఒక సర్వే నెంబర్‌లో రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే, మొత్తం 10 ఎకరాల భూమి ఉన్న సర్వే నెంబర్‌ని 22%-%ఏలో పెట్టడం వల్ల, మిగిలిన 8 ఎకరాలను అవసరాలకు అమ్ముకోలేక ఇబ్బంది పడుతున్నాము అని మొరబెట్టుకుంటున్నారు. భూమిని సబ్ డివిజన్ చేసి రెండు నెలల్లో తీర్చాల్సిన సమస్యను ఆ అధికారులు పట్టించుకోకుండా నెలల తరబడి రైతులను తిప్పుకుంటున్నారు. సొమ్ములు చెల్లించనిదే ఆ తప్పును వారు సవరించడం లేదు.

అలాగే గ్రామ కంఠం భూములను కూడా 22-ఏలో పెట్టారు. గ్రామ కంఠం భూములు ప్రైవేటు భూములని ప్రభుత్వం 2015లో స్పష్టంగా ప్రకటించినా కూడా, నిషేధిత భూముల జాబితాలో పెట్టారు. దేవాదాయ శాఖ అధికారులు కూడా వారి భూములను సబ్ రిజిస్ట్రార్లకు పంపినపుడు రెవెన్యూశాఖ వారు చేసిన తప్పునే చేశారు. ఒక సర్వే నెంబర్‌లో 10 ఎకరాల భూమి ఉంటే, అందులో దేవాదాయ శాఖకు చెందినది మూడు ఎకరాలు మాత్రమే. దానిని సబ్ డివిజన్ చేయకుండా మొత్తం 10 ఎకరాలను 22-ఏలో పెట్టారు. దీనివల్ల మిగిలిన ఏడు ఎకరాల్లో భూములున్న రైతులు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు పడుతున్నారు. దేవాదాయశాఖ అధికారులు తహశీల్దార్లతో సంప్రదించి, తమ భూములను విడిగా సబ్ డివిజన్ చేయించుకుని ఆ వివరాలను సబ్ రిజిస్ట్రార్లకు పంపితే సమస్య పరిష్కారమవుతుంది. అలా చేయకుండా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్థాయి నుంచి దేవాదాయ శాఖ కమిషనర్ వరకు రైతులను నెలలు, సంవత్సరాల తరబడి తమ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారు.అలాగే ఒక గ్రామంలో చిన్న దేవాలయం ఐదు నుంచి 10 సెంట్ల భూమిలో ఉన్నా, ఆ గ్రామ కంఠం సర్వే నెంబర్ మొత్తాన్ని 22-ఏలో పెట్టినందువల్ల మొత్తం ఆ గ్రామంలో ఉన్న ఇళ్ల యజమానులు ఆ ఇళ్లను అమ్మాలన్నా లేదా బ్యాంకు లోను తెచ్చుకోవాలన్నా వీలుకావడం లేదు. దారుణమైన విషయం ఏమంటే దేవాదాయ శాఖ బహిరంగంగా వేలంలో అమ్మిన భూములను కూడా మళ్లీ 22-ఏలో పెట్టారు. ఇదేమని అడిగితే కోట్ల రూపాయల విలువైన భూములు చాలా జాగ్రత్తగా చూసి చేయాలని కథలు చెబుతున్నారు. పైగా దేవాదాయ శాఖ నాలుగు లక్షల ఎకరాల భూములను రక్షించాల్సి ఉంది అని లోకాయుక్తకు చెప్పుకున్నారు. వందలాది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లు దేవాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్నారు. ఆ భూములపై వాస్తవ వివరాలు ఒక నెల రోజుల్లో అందించవచ్చు. మూడు నెలల్లో 22%-%ఏలో పెట్టిన తమ శాఖకు చెందని భూములను తొలగించవచ్చు.విశాఖలోని శారదాపీఠం అధిపతిని గతంలో అధికారంలో ఉన్న వైసీపీ నాయకులు పదే పదే దర్శించేవారు. అదే దారిలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి నుంచి ఈఓ స్థాయి వరకు ఆయన ముందు సాగిలపడ్డారు. అది వారి వ్యక్తిగతం అని సరిపెట్టుకుందాం. అలాగే మొన్నీమధ్య సనాతన ధర్మం పేరుతో ఓ నాయకుడు మెట్లు కడిగితే ఓ అధికారి మగ్గుతో నీళ్లు అందించారు. కానీ వేలాది మంది రైతుల భూములను తమ శాఖ అధికారులు తప్పుగా నమోదు చేసిన పాపాన్ని మాత్రం కడగలేకపోతున్నారు. రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు 22%-%ఏ కింద సబ్ డివిజన్ వివరాలు లేకుండా భూముల వివరాలు సబ్ రిజిస్ట్రార్లకు పంపితే, వారు వాటిని వెనక్కి తిప్పి పంపాలి. అలా కాకుండా రైతులు, భూ యజమానులు రిజిస్ట్రేషన్ల కోసం వారి కార్యాలయాలకు వచ్చినపుడు మీ భూమి 22%-%ఏ కింద ఉందని, మీరు దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారుల వద్దకు వెళ్లి సరి చేయించుకుని రమ్మని చెబుతున్నారు. ఈ రకంగా రిజిస్ట్రేషన్ శాఖ కూడా రైతులను ఇబ్బంది పెడుతోంది.

ఆర్టికల్ 300-ఏ కింద ఆస్తి హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు. సరైన ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్లు ఆపడం ఒక రకంగా ఈ హక్కు ఉల్లంఘన కిందకే వస్తుంది. ఈ విధంగా మూడు శాఖలు రైతుల జీవితాలతో మూడుముక్కలాట ఆడుకుంటున్నాయి. ఈ విషయంలో ఉన్నతాధికారులతో పాటు రెవెన్యూ, దేవాదాయ శాఖ మంత్రులు కూడా బాధ్యులే. గత నవంబరు 26న 75వ రాజ్యాంగ దినోత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నాం. మండల స్థాయి అధికారి నుంచి గౌరవ రాష్ట్రపతి వరకు రాజ్యాంగాన్ని స్తుతించి రాజ్యాంగ పీఠికను అందరూ ఎలుగెత్తి పఠించారు.

## సిద్ధ హస్తుడు అస్తమయం ..గురూజీ మరణం వైద్య రంగానికి తీరని లోటు



గురు అనే పదానికి అర్థం అనంతం. దానికి సరైన నిర్వచనం ఇవ్వడం అనితర సాధ్యం. మానవ జన్మను చరితార్థం చేసుకునేందుకు అనేక మార్గాలు ఉన్నాయి. అందులో ఒక భాగం యోగశాస్త్రం. మొట్టమొదటి ప్రపంచ సామాజికవేత్త నాటి గౌతమా బుద్ధుడి నుండి నేటి కాలం వరకు అనేకమంది సిద్ధపురుషులు తమ శిష్యులను ముక్తి మార్గంలో నడిపిస్తూ, తాము కూడా తరిస్తున్నారు. అట్టి యోగా పథంలో దేశవిదేశాల్లో కీర్తిని ఆర్జించి, ప్రకృతి వైద్యం, ఆయుర్వేదం, సిద్ధ వైద్యం, ఆక్యు ప్రెషర్, ఆక్యుపంచర్, మర్మ కళ లలో అనేక అవార్డులు, రివార్డులు, ప్రశంసలు పొంది తెలంగాణ ఖ్యాతిని నలుదిశలా చాటింపజేస్తున్న సిద్ధహస్తుడు కడార్ల వెంకటాచారి గురూజి అస్తమయం సమాజానికి తీరని లోటుగా మిగిలింది. ఆయన జీవితం పలుగురికి ఆదర్శనీయం. తెలంగాణ రాష్ట్ర సిద్ధ వైద్యానికి ఏకైక మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తున్న కాడార్ల వెంకటాచారి గురూజీ కరీంనగర్ జిల్లా, ఎల్లందుల గ్రామానికి చెందిన వారు. కడార్ల వెంకటచారి ప్రథమ గురువు కాసర్ల నరసయ్య. చిన్ననాటి నుండి ఆధ్యాత్మిక, యోగ, ఆయుర్వేదం మర్మ కళ వంటి వాటికి ఆకర్షితులై, నలుగురికి ఉపయోగపడాలనే సదుద్దేశ్యంతో, అంతర్జాతీయ గురూజీ మహర్షి మహేశ్ యోగి వద్ద శిక్షణ పొందారు. కొన్ని సంవత్సరాలు పాటు కుటుంబానికి, స్నేహితులకు, హితులకు దూరంగా అజ్ఞాత, అరణ్యవాసాలు ఉంటూ.. లక్ష్యాన్ని చేదించేందుకు అవిరల కృషిచేసారు. అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ నుండి మొదలుకొని, దేశ విదేశాల్లోనే అనేకమంది ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నారు. గురు భక్తిలో దిట్టఅయిన రామ భక్త హనుమాన్ కు నిత్య ఉపాసకుడిగా ఉంటూ, ప్రతి మంగళవారం మౌనవ్రతంలో ఉండేవారు. ఒక వైపు ఆధ్యాత్మిక గురువుగా రానిస్తూనే.. మరోవైపు ఉన్నత విద్యను అభ్యసించేందుకు రాష్ట్ర రాజధాని హైద్రాబాద్కు మకాం మార్చారు. ఉస్మానియా యూనివర్సిటిలో ఎం.ఏ జ్యోతిష్యం, వాస్తు, రచన జర్మలిజం కళాశాలల నుండి జర్నలిజం కోర్సు, అలహాబాద్ యునివర్సిటీ నుండి యోగా అండ్ యెత్నో వైద్యశాస్త్రంలో డాక్టరేట్ పొందారు. ఆయన రాష్ట్ర మెడిసనల్ అండ్ ఎరోమెటిక్ ప్లాన్స్ బోర్డులో వైద్యాధికారిగా పనిచేశారు.

బల్కంపేటలోని ప్రభుత్వ నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో సిద్ధ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తూనే, ప్రతి ఆదివారం తూముకుంటలో ఉన్న మొగుళ్ల వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో వందలాది మందికి వైద్యం అందించేవారు. యోగా, ఆయుర్వేదం, మర్మ కళల తో అనేకమందికి

**ప్రాణం పోస్తున్న గురూజికి పలువురి**

ప్రశంసలేకాకుండా శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠం నుండి దన్వంతరి అవార్డు లభించింది. మహర్షి రుష్య శివయోగి నుండి







"మహర్షి" అవార్డు, భాషు బాబా నుండి సహజమౌని అవార్డు, 2016 నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ వైద్యాధికారిగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులు, రివార్డులతో పాటు అనేక ప్రశంసలు వచ్చాయి. వృత్తి, ఆయుర్వేదం, ప్రవృత్తి యోగ, జ్యోతిష్యంచ, వాస్తు, ఆయుర్వేదంలో సిద్ధహస్తుడైన వెంకట గురూజి బోదిధర్మ చెప్పినట్లు చెట్టును చూడగానే ఆ చెట్టు యొక్క సహజగుణం, వాటి యొక్క ప్రయోజనం, వాటి వయస్సు తదితర విషయాలను చెప్పడమేకాకుండా, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను ఇట్టే వివరిస్తారు. వ్యక్తులకు, పదవులకు ప్రాధ్యాన్యత ఇవ్వకుండా, ఆపదలో ఉన్నసాధారణ వ్యక్తులకు కూడా మేలుచేయడమే ఈ గురూజి ప్రత్యేకత. దీనితో ఆయన పేద, సాధారణ కుటుంబాల నుండే కాకుండా ఉన్నత శిఖరాల్లో ఉండి శాసిస్తున్న ప్రముఖులు, రాజకీయ నేతలు, ఉన్నత స్థాయి అధికారులను కూడా శిష్యులుగా మార్చుకోగలిగారు. అప్పటి రాష్ట్రపతి ప్రతిభ పాటిల్, గవర్నర్ దత్తాత్రేయ, చిన్న జీయర్ స్వామి, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవ సభాపతులు మధుసూదనా చారి, గడ్డం ప్రసాద్, బండి సంజయ్, ఈటెల రాజేందర్, అప్పటి చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ , ప్రస్తుత ఆర్టీసీ ఎండి పీసీ సజ్జనార్, ప్రముఖ ప్రకృతి కవి జయరాజు ఇలా సాధారణ పౌరుల నుండి ముఖ్యమంత్రుల వరకు ఆయన అందరితోనూ అవార్డులు రివార్డులు పొందటమే కాకుండా, సన్నిహితంగా మెలిగేవారు, ప్రకృతి, సిద్ధ, ఆయుర్వేద సూచనలను సలహాలను అందించేవారు. ఆయన ఆరోగ్య సలహాలతో ఇప్పటికీ వేలాదిమంది ఆనందంగా జీవిస్తుండడం గొప్ప విషయంగా పలువురు చెబుతు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అల్లోపతి వైద్యులతో సహా ఆయన వైద్యాన్ని ఆచరిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారు

ఒక ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, ప్రకృతి వైద్యులు తూమాట్ల వెంకన్న, సుగుణా రావు, సతీష్ కుమార్, సైదా నాయక్, ఆంజనేయులు తదితరులు వివిధ వైద్య రంగాలలో రాణిస్తున్నారు. మన ఆనందాన్ని పంచుకునే వారి కంటే, మన బాధలను పంచుకునే వారికే ఎక్కువ విలువ ఇవ్వాలని బోధించేవారు. గురూజీ పరిచయం ప్రతి గుండెలో సవ్వడి. ప్రతి ఒక్క శిష్యుల తలుపుల్లో ఆయన ఉన్నారు. ఆయన ఆల్టర్నేటివ్ వైద్య జ్ఞానంతో శిష్యుల అజ్ఞానందకారాన్ని భగ్నం చేశారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనురాగాల పలకరింపులతో పరవశులను చేసి పరమానందంగా ఉండేవాళ్ళు. ముక్కోటి ఏకాదశి రోజు వైకుంఠ ప్రాప్తి పొంది పరమ జ్యోతి స్వరూపులు గా మారి ప్రాతఃస్మరణీయులయ్యారు. ఆయన వైద్య విధానమే ఒక చోద్యం. అది అన్ని రుగ్మతలను రూపుమాపేది. సామాన్యులకు వైద్యం అందించే సంకల్పానికి శ్రీకారం చుట్టారు. ఆయన ఆలోచన అపూర్వం. కృషి అమేయం. శిష్యులకు నిరంతరం ఆయన చూపిన వైద్య సన్మార్గం శిరోదార్యం. మీ ఆశయ సాధనను వారు పునికిపుచ్చుకోనున్నారు. మీవైద్య సేవలను వేలాది మంది గుర్తుంచుకుంటారు. అనారోగ్యాలను దూరం చేసుకున్న వారి గుండెల్లోనూ మీ పేరు సువర్ణ అక్షరాలతో చెక్కించబడుతుంది. యోగ, సిద్ధ, ఆయుర్వేద, మర్మ కళలను. క్రమశిక్షణతో ప్రజలకు అందించి అదే మా గురుదక్షిణ గా మీకు చెల్లించుకుంటాం.



**జి. సుగుణారావు,**
**ఆల్టర్నేటివ్ తెరపిస్ట్,**
**ఉదయ నేచర్ క్యూర్ సెంటర్**
**కొత్తగూడెం, సెల్: 9963188715**


## భారతదేశ సాంస్కృతిక వారసత్వం మహాకుంభమేళ



ప్రపంచంలోనే అతి పెద్ద పవిత్రమైన మానవ సమ్మేళనం. 40 కోట్లకు పైగా యాత్రికులు సందర్శిస్తున్న ఆధ్యాత్మిక త్రివేణి సంగమం. గంగా, యమునా, సరస్వతి సంగమం వద్ద 144 సంవత్సరాల తర్వాత అత్యద్భుతంగా నిర్వహింపబడుతున్న మహా కుంభమేళ. సుమారు 37 నుండి 40 చ.కి.మీ విస్తరణలో 40 కోట్లకు పైగా యాత్రికులను ఆకర్షిస్తూ, భారతదేశం యొక్క సంస్కృతి, సాంప్రదాయం, అధ్యాత్మికత, హింధూ మత విశిష్టతను ప్రపంచం నలుమూలలకు వ్యాపింపజేస్తుంది. ఈ కుంభమేళ జనవరి 13న పౌర్ణమి రోజు మొదలైంది. నలబై నాలుగు రోజులు తర్వాత ఫిబ్రవరి 26న మహా శివరాత్రి రోజు ముగుస్తుంది. భారతీయులతో పాటు విదేశాల నుంచి ప్రముఖ వ్యక్తులు సందర్శించి, పుణ్య స్నానాలు చేసి మోక్షాన్ని పొందుతున్నారు. మానవ విశ్వాసానికి, భక్తికి, సమానత్వానికి ఈ కుంభమేళ ప్రతీక. కుంభమేళ – అధ్యాత్మిక జ్ఞానోదయం కోసం జరిగే ఒక అన్వేషణ, తనను తాను తెలుసుకోవడం కోసం జరిగే ఒక యజ్ఞం, సమైఖ్యతను చాటి చెప్పే మహాయాగం.

చరిత్ర:

హిందూ మత గ్రంథాల ప్రకారం, కుంభమేళ లో కుంభం అనే పదం సాగర మదనంలో ఉద్భవించిన పవిత్రమైన అమృత కుండను సూచిస్తుంది. పన్నెండు రోజులు (మానవ కాలం ప్రకారం 12 సంవత్సరాలు) జరిగిన సాగర మథనంలో పొందిన అమృతం నుంచి నాలుగు చుక్కలు, మోహినీ అవతారంలో ఉన్న విష్ణువు నాలుగు ప్రదేశాలలో చిందించాడు. అవే భారతదేశంలో ఉన్న ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని, మహారాష్ట్రలోని నాసిక్, 

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునా మరియు సరస్వతి సంగమం. అందుకే, ఇక్కడ ఉన్న జలాలు పవిత్రమైనవి అని, ఇక్కడ నీటిలో మునిగితే దేవుని అనుగ్రహం ఉంటుంది అని ప్రజల నమ్మకం. ఈ నాలుగు ప్రదేశాల మధ్య కుంభమేళ ప్రతీ 12 సంవత్సరాలకు ఒకసారి ఒక చోట తర్వాత మరో చోట నిర్వహించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గురుడు, సూర్యుడు, చంద్రుడు గ్రహాల అమరిక ద్వారా కుంభమేళ సమయం నిర్ణయించబడుతుంది.

ప్రాముఖ్యత:

భగవంతుని చేత నిర్దేశించ బడిన ప్రదేశాలలో జరిగే కుంభమేళను సందర్శించి, పవిత్ర నదులలో స్నానం ఆచరించి గత జన్మలనుంచి వస్తున్న ఖర్మల నుంచి, పాపాల నుంచి విముక్తి పొందవచ్చు అనే నమ్మకం అధ్యాత్మికతను అనుసరించే అందరిలో ఉంది. మహా కాడ పండుగగా పిలువబడే ఈ మహా కుంభమేళకు నాగ సాధువులు, సన్యాసులు, అధ్యాత్మికతను అనుసరించే సాధారణ మనుషులతో పాటు ఇతర మతస్తులు కూడా హాజరవుతారు. స్వార్ధ కోరికలు విడిచి పెట్టి, ముక్తి కోసం, ప్రస్తుతము, గత జన్మల పాప విముక్తి కోసం సకల మనుష్యులు దైవ చింతనలో, పవిత్రమైన నదిలో మునిగి, పవిత్ర స్నానాలు ఆచరించి, ఆశీర్వాదాలు పొందుతారు. కుంభమేళ ప్రదేశంలో వినిపించే శివ నామ స్మరణం, ఆధ్యాత్మిక సంగీతంతో యాత్రికులు దైవిక చింతనలో మునిగి పోతారు. అన్ని సమస్యలను మర్చిపోయి మానసిక ప్రశాంతతను పొందుతారు. ఆర్థిక, మత, జాతి, స్వదేశీ, విదేశీ అనే తేడా లేకుండా ఐఖ్యతతో కలిసిపోతారు. ప్రపంచలోనే అతి పెద్ద పవిత్ర వేడుకగా పేరున్న ఈ మహా కుంభమేళను సందర్శించే భక్తులు, యాత్రికుల సంఖ్య అమెరికా, రష్యా దేశ జనాభా సంఖ్య కంటే ఎక్కువ ఉంటుంది అని వార్తలు వస్తున్నాయి. సాధారణ మనుషులకు కనిపించకుండా అర్ధ నగ్నంగా ఉండే నాగ సాధువులు, అన్ని బంధాలకు దూరంగా బతికే సన్యాసులు, మెరిసే కత్తులు, గుర్రాలు, ఏనుగులతో కళ్ళు తిప్పుకోలేనంత అద్భుతంగా ఈ కుంభమేళ జరుగుతూ ఉంది. ప్రత్యేకంగా తయారు చేయబడిన దీపాలతో హారతులు ఇస్తూ, వేద మంత్రాలు పటిస్తూ మూడు నదులకు భక్తితో పూజలు చేయడం కన్నుల పండుగగా అనిపిస్తుంది. మనసు దైవ చింతనలో తెలిపోతుంది. ఆ దీప కాంతులు సూర్య కాంతిని తలపిస్తాయి. ఐక్య రాజ్య సమితి విద్యా, విజ్ఞాన, సాంస్కృతిక సంస్థ, కుంభమేళని భారతదేశం యొక్క సాంస్కృతిక వారసత్వంగా గుర్తించింది.

మౌలిక సదుపాయాలు:

కుంభమేళని నిర్వహించడం కష్టం అయినప్పటికీ, ఇది దేశ ఖ్యాతికి, సంకృతికి సంభందించింది. అందుకే ప్రభుత్వం సవాలుగా తీసుకుని జాగ్రత్తగా పర్యవేక్షిస్తుంది. కోట్లాది మంది జనం వల్ల పరిశు భ్రతకు భంగం కలిగే అవకాశం ఉంది. ఆరోగ్య సమస్యలు కూడా తలెత్త వచ్చు. దీనిని నీయంత్రించడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసుకుంది. సుమారు 150000 మరుగు దొడ్లు ఏర్పాటు చేసి 10 వేల మంది పారిశుధ్య కార్మికులను నియమించింది. సందర్శకుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి వైద్యులతో పాటు ఇతర వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారు. అగ్ని ప్రమాదాలను నివారించడానికి అధునాతన అగ్నిమాపక వాహనాలు సిద్దంగా ఉంచారు.

ఖర్చు – ఆదాయం:

ఈ కార్యక్రమం కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సుమారు 7500 కోట్ల రూపాయలు కేటాయించింది. అయితే, దీని మీద వచ్చే ఆదాయం చాలా రేట్లు ఎక్కువ ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. సుమారు 2 నుంచి 4 లక్షల కోట్లు వరకు ప్రభుత్వానికి ఆదాయం రావచ్చని సమాచారం. ప్రతి యాత్రికుడు ప్రయాణానికి, తినడానికి, ఉండటానికి ఇతరత్రా ఖర్చుల కోసం రూ. 5000 ఖర్చుపెడితే 2 లక్షల కోట్ల వరకూ రావచ్చని అంచనా. కుంభమేళ ద్వారా వచ్చే ఆదాయం ఐపిఎల్ ద్వారా వచ్చే ఆదాయం కంటే పది రేట్లు ఎక్కువ ఉంటుందని కూడా అంచనా. ఎంత వరకు ఆదాయం వచ్చింది అనేది అధికరికంగా తెలియాలి అంటే కుంభమేళ అయిపోయేంత వరకు వేచి చూడాలి.


**రామ్ సంగుల, రీసెర్చ్ అనలిస్ట్**
**అశ్వరావుపేట, సెల్: 9603939033**


## కార్తిక దీపం కథ

ప్రార్థన



కార్తిక పౌర్ణమి నాడు ప్రతి ఒక్కరూ ఇళ్ళలో దీపం పెట్టుకుంటారు. ఆ రోజున గుత్తి దీపాలు కూడా పెడతారు. దీనికి రెండు కారణాలు. ఒక ఇల్లు మనం కడితే... ఆ ఇంట దీపం లేకుండా ఏ ఒక్కరోజూ ఉండకూడదు. మీరు ఇల్లు తాళం పెట్టి ఎక్కడికైనా వెళుతున్నప్పుడు మీ ఇంటి పురోహితుణ్ణి పిలిచి... "రోజూ మా పూజా మందిరంలో దీపం వెలిగించి, స్వామికి ఓ బెల్లం ముక్క నైవేద్యం పెట్టి వెళ్ళండి" అని చెప్పాలని శాస్త్రం స్పష్టం చేస్తోంది. ఇంట దీపం వెలగలేదు అంటే అది పరమ అమంగళకరమైన గృహం అని అర్థం. అలా మీకు ఎన్ని ఇళ్ళు ఉన్నాయో అన్ని చోట్లా దీపాలు వెలుగుతూ ఉండాలి. మీరు 'స్వగృహే' అని ఎక్కడ కూర్చొని సంకల్పం చెప్పగలరో అలాంటి అన్ని చోట్లా 365 రోజులూ దీపాలు వెలుగుతూ ఉండాలి. అలా దీపం వెలగకపోతే ఆ దోషం మీకే వస్తుంది. మళ్ళీ ఆ ఇంట్లో తిరిగినందుకు... ఆ పాపాన్ని పోగొట్టుకోవడానికి ప్రాయశ్చిత్తంగా లభించిన అద్భుతమైన తిథి కార్తిక పౌర్ణమి. అందుకే కార్తిక పౌర్ణమినాడు 365 వత్తులున్న గుత్తి దీపాన్ని ఆవు నేతిలో ముంచి వెలిగిస్తూ ఉంటారు. పదిరోజులో, పదిహేనురోజులో... ఇది తెలియకముందు తప్పు చేసిన రోజులు ఎన్ని ఉన్నాయో, ఆ రోజుల్లో దీపం పెట్టకపోతే తమకు ఎంత పాపం వస్తుందో అదంతా పోవాలని 365 వత్తులు వెలిగిస్తారు.

దీపం – ఆధ్యాత్మిక నిర్వచనం

దీపం పరమేశ్వర స్వరూపం. ఈశ్వరుడు కాంతి స్వరూపుడు. ఆయన ఎల్లప్పుడూ మన వెనుక వెలుగుతూ ఉంటాడు. వెనుక ఉండి ప్రకాశిస్తూ... మన శరీరం ఎంతకాలం నిలబడాలో అంతకాలం ఊపిరిని గుప్తంగా నిలబెట్టి, ఆ ఊపిరి అయిపోగానే బయటకు వెళ్ళి... శవంగా చేసి పడగొట్టగలిగిన పరమేశ్వర స్వరూపమే అక్కడ కూర్చొని ఉంటుంది. అది కాంతి. అందుకే పూజ అంతా అయిపోయిన తరువాత మంత్రపుష్పంలో చెబుతారు... 'నీవారశూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా' అని... అణువంత రూపంతో ఇక్కడ ప్రకాశిస్తూ ఉంటాడు. దాన్ని ఏ పేరు పెట్టి పిలుస్తారు? ఏ పేరు పెట్టి పిలిచినా అది పలుకుతుంది. యదార్థానికి ఇది ఒక రూపం కాదు. ఒక కాంతి. అందుకే వెలుగుతోంది. 'భాస్కర' అని పేరు. 'భా' అంటే కాంతి. ఆ కాంతి ఏదో అదే పరమేశ్వరుడు. నిజానికి ఆయనకు ఒక ఆకారం ఎక్కడుంది? 'ఆకారంచ నిర్గుణంచ, సాకారంచ గుణకరం తత్త్వం తత్త్వం' అంటారు శంకరాచార్యులవారు. నిర్గుణం, సగుణం అని రెండు రకాలు. నిర్గుణంలోకి వెళ్ళాలన్నవాడు పరమ వైరాగ్యంలోకి వెళతాడు. సాధారణ ఉపాసన చేసేవాడు, బాహ్య ప్రయోజనం కావాలనుకొనేవాడు మనస్సును నిలబెట్టాలి. కాబట్టి ఒక ఆకారాన్ని పూజ చేస్తాడు. యదార్థానికిఅది ఒక కాంతి పుంజం. ఆ కాంతి పుంజమే దివ్వె. దీపం అంటే ప్రకాశం. ఆ దీపమే పరమేశ్వర స్వరూపం.

## దుస్తులపై మరకలా... వదిలించండిలా...



బట్టలపై సిరా మరకలు పడితే వాటి మీద కొద్దిగా శానిటైజర్ లేదా పెర్ఫ్యూమ్ చల్లి దూదితో రుద్దాలి. ఒక చెంచా బేకింగ్ సోడాని నీళ్లతో తడిపి ముద్దలా చేసి ఈ మిశ్రమంతో రుద్దినా సిరా మరకలు వెంటనే పోతాయి. మరక మీద కొద్దిగా డెటాల్ వేసి అయిదు నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత టూత్ బ్రష్‌తో రుద్దితే మరక పోతుంది.బట్టల మీద టీ లేదా కాఫీ ఒలికి మరకలు పడుతుంటాయి. అలాంటపుడు ఒక గిన్నెలో ఒక చెంచా నిమ్మరసం, ఒక చెంచా వైట్ వెనిగర్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో మరకమీద రుద్దితే ఫలితం ఉంటుంది. మరక మీద టూత్ పేస్ట్ రాసి పది నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత వేడి నీళ్లతో కడిగి సబ్బుతో ఉతికితే మరకలు పోతాయి.పార్కులో కూర్చున్నపుడు లేదా తోటపనిచేసినపుడు బట్టల మీద మరకలు ఏర్పడుతుంటాయి. అర బకెట్ నీళ్లలో అయిదు చెంచాల వెనిగర్ వేసి బాగా కలపండి. ఈ నీళ్లలో బట్టలను గంటసేపు నానబెట్టి తరవాత సబ్బుతో ఉతికితే మరకలన్నీ పోతాయి. టమాటా, తుప్పు, జ్యూస్, రక్తం మరకలను కూడా ఈవిధంగానే పోగొట్టవచ్చు.చాక్లెట్ మరకలైనపుడు ఆ బట్టలను.... బట్టల సోడా కలిపిన నీళ్లలో అరగంటసేపు నానబెట్టి సబ్బుతో ఉతికితే చాలు.బట్టలను వాషింగ్ మెషిన్‌లో వేసినపుడు కొన్నిటి రంగులు మిగతా వాటికి అంటుకుంటుంటాయి. సబ్బుతో రుద్దినా ఆ మరకలు పోవు.

# కాల్‌నాగుల కాటు పడొద్దంటే..



ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డు రద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి..

**స్మార్ట్‌ఫోన్**

మెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి. అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.

**ఎలా జాగ్రత్తపడాలి?**

గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

**వీటి సాయం తీసుకోండి**

నకిలీ ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేకమైన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. సైబర్ నిపుణుల సిఫారసుల ప్రకారం ఈ వేదికలు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

సంచార్ సాథి : https://sancharsaathi.gov.in/sfc/

%నకిలీ ఫోన్ నంబర్లు, సందేశాలు, ఇతర టెలికాం మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.

సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ (MHA): https://cybercrime.gov.in/

ఏవైనా ఫోన్ నెంబర్లు, ఈమెయిల్స్ ఫేక్ అనిపిస్తే.. ఆ మోసాలపై ఫిర్యాదు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ సాయపడుతుంది.

స్పామ్ కాల్స్ నివారణ (TRAI): https://trai.gov.in/

వ్యాపార సంబంధిత అనవసర కాల్స్, సందేశాల్ని నివారించేందుకు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు.

రిపోర్ట్ ఇంటర్నేషనల్ ఫేక్ కాల్స్ (RICWIN): https://sancharsaathi.gov. in/InternationalCall/

భారత నంబర్‌తో వస్తున్న అంతర్జాతీయ ఫేక్‌కాల్స్ గురించి సమాచారాన్ని అందించవచ్చు.

సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కోసం.. రిపోర్ట్ చేసేందుకు %https://www.endnow foundation.org/how-to-report-on-social-media%/ సైట్‌ని చూడొచ్చు.

**నకిలీ కాల్స్ గుర్తించడం ఎలా?**

ఎన్నడూ చూడని నంబర్ అనిపిస్తే అనుమానించాలి. ఫోన్ నంబర్‌లో 10 అంకెలు లేకపోయినా, నంబర్‌కు ముందు o91 కనిపించకపోయినా.. అది ఫేక్ కాల్ అయి ఉండొచ్చు.

మాటల్లో మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటే.. వాళ్లు సైబర్ మోసగాళ్లని అనుమానించండి. 'బ్యాంకు అకౌంట్ బ్లాక్ చేస్తామనీ, అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామనీ' అన్నారంటే ఫేక్‌గాళ్లని డిసైడ్ అవ్వండి.

ట్రాప్‌లో మిమ్మల్ని ఇరికించామని ఓ అంచనాకు వచ్చాక.. తక్షణమే డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ పేమెంట్స్ కోసం ఒత్తిడి చేస్తారు. అప్పుడైనా అలెర్ట్ కావాల్సిందే!

స్పష్టత లేని సమాచారంతో మీ ముందుకు వస్తారు. వాళ్లు మాట్లాడే భాషకూ, చెప్పిన ప్రొఫెషన్‌కూ పొంతన ఉండదు. కొన్నిసార్లు వాళ్ల మాటల్లో తప్పులు దొర్లుతాయి. అలాంటప్పుడైనా ఆ కాల్ చేసింది మోసగాడు (ఫ్రాడ్‌స్టర్) అని అప్రమత్తం కావాలి.






# లాంగ్ గౌన్లు..క్రాప్ టాప్‌లు!



ప్రపంచం కుగ్రామం అయింది.. ఫ్యాషన్ అంతా ఒక్కటైపోయింది.. అందుకే మనదగ్గర వెస్ట్రన్ వేర్ సర్వసాధారణమైపోయింది.. ఇండోవెస్ట్రన్ ?స్టైల్‌లో ఉండే లాంగ్ గౌన్లు.. కాస్త మోడ్రన్ టచ్‌తో ఉండే లెహంగా, క్రాప్ టాప్‌లు.. ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచాన్ని ఏలుతున్నాయి.. పెళ్ళిళ్ళు, పేరంటాలకు ఇవే సెంటరాఫ్ ఎట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి..

ఇక్కత్ ఎక్కడున్నా మిమ్మల్ని సెంటరాఫ్ ఎట్రాక్షన్ చేస్తుంది. నల్లని సిల్క్ ఇక్కత్‌ని లాంగ్ గౌన్‌గా కుట్టాం. దీనికి వచ్చిన పెద్ద బార్డర్ హైలైట్‌గా కనిపిస్తున్నది. ఇక పైన ఆరెంజ్ కలర్ ప్యూర్ సిల్క్‌ని జతచేసి దానికి పోట్లీ బటన్స్ ఇచ్చాం. స్లీవ్స్ మీద సీక్వెన్స్, జర్దోసీ వర్క్‌తో నింపేశాం.

ఆకుపచ్చ సిల్క్ క్రాప్ టాప్ ఇది. దీని మీద గోటా పట్టీ, జర్దోసీ వర్క్‌తో నింపేశాం. దీనికి కూడా కోల్డ్ షోల్డర్ అద్దినట్లు ఉంది. ఇక పీచ్ కలర్ ప్యూర్ సిల్క్ లెహంగా మీద ఫుల్‌గా రాజస్థానీ ?స్టైల్‌లో గోటా పట్టీ వర్క్ చేయించాం. పిస్తా గ్రీన్ కలర్ బార్డర్‌ని జత చేసి దాని మీద గోల్డెన్ లేస్ కుట్టడంతో లెహంగా లుక్కే మారిపోయింది.

నీలాకాశంలో మెరిసే తారకలా కనిపించాలంటే ఈ డ్రెస్ వేయాల్సిందే! లైట్ బ్లూ నెట్ ఫ్యాబ్రిక్‌ని లాంగ్ గౌన్‌గా డిజైన్ చేశాం. వెస్ట్రన్ స్టైల్‌లో ఉండేలా ఎక్కువ గేర్‌తో దీన్ని కుట్టాం. నెక్ దగ్గర సీక్వెన్స్, చిప్స్‌తో హెవీగా వర్క్ చేశాం. 3/4 స్లీవ్స్‌తో గౌన్ లుక్కే మారిపోయింది.

ఎండలో వెన్నెల్లా కనిపించేందుకు తెల్లని లాంగ్ గౌన్ పర్‌ఫెక్ట్ ఛాయిస్. తెల్లని ఆర్గంజా మీద ఎర్రని పూల మాదిరి ఆప్లిక్ వర్క్ చేశాం.

డ్రెస్ మొత్తం ఇదే వర్క్ వస్తుంది. బాక్స్ ప్లీట్స్ పెట్టి పైన ఎర్రని లైక్రా ఫ్యాబ్రిక్ అటాచ్ చేశాం. దీనికి హాల్టర్ నెక్ హైలైట్‌గా నిలిచింది.

డార్క్ బ్లూ కలర్ వెల్వెట్‌తో లెహంగా కుట్టాం. దాని మీద మొత్తం జరీ వర్క్‌తో నింపేశాం. గోల్డెన్ జరీ వచ్చిన లేస్‌ని బార్డర్‌గా జతచేశాం. ఇక క్రాప్‌టాప్‌కి పింక్ కలర్ ప్యూర్ సిల్క్ ఎంచుకున్నాం. దీని మీద కుందన్స్, జర్దోసీ, ముత్యాలతో హెవీగా వర్క్ చేశాం. కోల్డ్ షోల్డర్, ఫుల్‌స్లీవ్స్‌తో రాజకుమారిని తలపింపొచ్చు. స్లీవ్స్ మీద గ్లాస్ ట్యూబ్స్‌తో వర్క్ చేశాం.



# తల్లులు ఊబకాయులైతే..

ఊబకాయంతో ఉండే తల్లులకు పుట్టే పిల్లల్లో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుందని ఇటీవల చేసిన ఒక స్టడీలో వెల్లడైంది. అదే సమయంలో లావుగా లేని అమ్మలకు పుట్టిన బిడ్డల్లో మాత్రం ఈ లోపం కనిపించడంలేదని అధ్యయనకారులు పేర్కొన్నారు. తల్లి కావడానికి ముందర ఆడవాళ్లు భారీకాయంతో ఉంటే దాని ప్రభావం వాళ్లకి పుట్టే బిడ్డల్లో కనిపిస్తుందట. గుండెజబ్బులు, ఆస్తమా వంటి జబ్బుల బారిన పడే అవకాశం ఉందని ఈ స్టడీని నిర్వహించిన కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఇహెమ్ మెసాద్ తెలిపారు.

ఈ స్టడీలో ప్రధానంగా ఊబకాయులైన తల్లులకు పుట్టిన పిల్లల్లో రోగనిరోధకశక్తిపై, వారికి వచ్చే జబ్బులపై రీసెర్చ్ చేశారు. ఈ స్టడీ అమెరికాలోని 39 మంది తల్లులపై చేశారు. లావుగా ఉన్న తల్లులకు, సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడు నుంచి కణాలు తీసి పరీక్షించారు. అందులో ఊబకాయులైన తల్లులకు పుట్టిన బిడ్డలు బాక్టీరియల్ యాంటిజన్స్‌కు సరిగా స్పందించడం లేదు. కానీ సన్నగా ఉన్న తల్లులకు పుట్టిన బిడ్డల్లో బాక్టీరియల్ యాంటిజెన్స్‌కు స్పందన బాగా ఉండడాన్ని గుర్తించారు. ఊబకాయంతో ఉన్న తల్లులకు పుట్టిన పిల్లల్లో మనిషి రోగనిరోధక వ్యవస్థలో ముఖ్యమైన సిడి4టి కౌంట్ తగ్గడం గమనించారు. ఆస్తమా, ఇతర రకాల ఎలర్జీల నివారణలో ముఖ్యపాత్ర వహించే రోగనిరోధక కణాల సంఖ్య ఊబకాయమున్న తల్లులకు పుట్టిన పిల్లల బొడ్డుతాడులో తక్కువగా ఉండడాన్ని కూడా ఈ అధ్యయనంలో గుర్తించారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు మార్గాలున్నాయ్

ఈ రోజులలో ఒత్తిడికి గురికాకుండా ఎవరైనా ఉన్నారా అంటే... లేరనే చెప్పాలి. కాలంతోపాటు పరిగెత్తే క్రమంలో ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడిని జయించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఒత్తిడిని అధిగమించడంపై పుస్తకాలు, టీవీలలో ప్రసారాలు, పత్రికలలో ప్రత్యేక కథనాలు కూడా వస్తుంటాయి. కౌన్సెలింగ్ తరగతులు కూడా కొందరు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా యోగా సెంటర్లు స్ట్రెస్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన ఒత్తిడి నుంచి అధిగమించడానికి ఏమేమి చేయాలన్నదానిపై కొన్ని సూచనలు ఇస్తోంది.ఒత్తిడి ఎవరెవరిలో ఉంటుంది? వ్యవసాయదారులు పంటలు పండకపోతే, తెచ్చిన రుణం తీరకపోతే, చేతికొచ్చిన పంట ఎండిపోతే, తుపానుకు తుడిచి పెట్టుకుపోతే, తగిన ధర రాకపోతే ఒత్తిడికి గురవుతారు. 40 నుంచి 50 శాతం మంది రైతులలో ఒత్తిడి ఉంటుందని అంచనా. గృహిణులు కూడా ఒత్తిడికి గురవుతారట. ఉదయం నిద్ర లేచినప్పటినుంచి వారు చేసే పని అంతా కూడా ఒత్తిడితోనే ఉంటుంది. ఉద్యోగాలకు వెళ్ళేవారయితే పిల్లలను పాఠశాలలకు వెళ్ళేందుకు సిద్ధం చేయడం ఒక ఎత్తయితే, వారు ఉద్యోగానికి సమయానికి చేరుకోవడం కూడా మరొక ఎత్తు. గృహిణులలో 40 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. ఉపాధ్యాయులు, ఉద్యోగులుకు సంబంధించి 20 నుంచి 30 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయనాయకులలో సుమారు 50 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. రాజకీయ నాయకులు పదవుల కోసం. ఎన్నికలలో గెలుపుకోసం. మంత్రి పదవులకోసం వంటి స్వీయపనుల కోసం ఒక ఒత్తిడి అయితే. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చలేక ఇబ్బందులు పడుతూ ఒత్తిడి గురవడం ఇంకొకటి. పోలీసులలో 60 శాతం మందికి ఒత్తిడి ఉంటుందని అంచనా. సొంత వ్యాపారాలు చేసే వారికి మరింతగా ఒత్తిడి ఉంటుంది. దాదాపు 70 శాతంమంది ఒత్తిడికి గురవుతారట. పోటీని తట్టుకుని వ్యాపారం చేయడంలో, లాభాలను ఆర్జించడంలో, తెచ్చిన రుణాలను తీర్చక ఇబ్బంది పడుతున్న సమయంలో ఒత్తిడికి గురవుతారట. ఎగ్జిక్యూటివ్‌లు తమకు ఇచ్చిన లక్ష్యాలను నెరవేర్చలేక ఒత్తిడికి గురవుతుంటారు. విద్యార్థులు కూడా పోటీపరీక్షలలో పాల్గొనేందుకు, రెగ్యులర్ పరీక్షలలో బెస్ట్ ర్యాంక్ తెచ్చుకునేందుకు ఇలా పలు రకాల ఒత్తిడిలు వారిపై కూడా ఉంటాయి. శ్వాసకోస వ్యాధులు, అజీర్ణవ్యాధులు, కడుపునొప్పి, చర్మవ్యాధులు, బ్లడ్ ప్రషర్, మధుమేహం, నిద్రపట్టకపోవడం, గుండెల్లో దడ, మైగ్రేన ఇలాంటి కొన్ని వ్యాధుల కారణంగా కూడా ఒత్తిడి ఉంటుంది. అలసట, అనారోగ్యసమస్యలు, సంసారం సరిగా సాగనప్పుడు, ఈర్ష్యా ద్వేషాలు ఉన్నపుడు, భయం అవహించి ఉండడం, విపరీతమైన భ్రాంతితో ఉండడం ఇలా ఎన్నో ఎన్నెన్నో... ఒత్తిడినుంచి అధిగమించేందుకు... విశ్రాంతి తీసుకోవాలి. ఎంత సమయం పాటు విశ్రాంతి తీసుకోవాలన్నదానిపై కొలమానం ఏదీ లేదు. మనస్సు ఆహ్లాదకరంగా ఉందనిపించేంత వరకు విశ్రాంతి తీసుకోవచ్చు. యోగా చేయవచ్చు, ప్రకృతి సుందర ప్రదేశాలు, దేవాలయాలను దర్శించవచ్చు. పర్యటనలకు వెళ్ళవచ్చు. ముఖ్యంగా ఒత్తిడిని జయించేందుకు ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం. ఒత్తిడీ ఒక మేలే.. నిజంగా ఒత్తిడీ ఒకమేలేనని చెబుతారు. ఒత్తిడి నుంచి ఉత్తేజితులవ్వాలి. ముఖ్యంగా చదువుకునే విద్యార్థి నుంచి దేశాధినేత వరకు అందరిలోనూ ఒత్తిడి ఉంటోంది. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ చేసే వాళ్ళకు ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఒత్తిడి అనేది లేకపోతే కొందరు బద్ధకస్తులు అవుతారు. పనిని తొందరగా చేయాలని అనిపించడమే ఒత్తిడి.

ఏం చేయాలి? ..ఇప్పుడు ఎంత పని చేయగలమో అంతే చేయాలి. రేపటి గురించి తరువాత ఆలోచన చేయాలి. సమస్యలను ఎదుర్కొనడానికి సిద్ధపడాలి. కష్టంవస్తే కుంగి పోకూడదు. ఖాళీగా ఉన్న సమయంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రయత్నాలు చేయాలి. పుస్తక పఠనం ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుంది. ఆత్మీయుల వద్దకు వెళ్ళి కాసేపు మాట్లాడితే ,ఇష్టమైన ప్రాంతానికి పర్యటనకు వెళితేకూడా ఉపశమనం ఉంటుంది. పదిమందిలో కాసేపు కూర్చుని సరదాగా మాట్లాడండి.



## తక్కువ ధరకే జియో 72 రోజుల ప్లాన్..బిఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్‌లకు సవాల్..



**న్యూఢిల్లీ- నవభూమి:**తక్కువ ధరలకు ప్లాన్స్ ఇస్తుండటంతో దేశంలో టెలికాం సంస్థల మధ్య పోటీ పెరుగుతోంది. దీంతో అనేక మంది జియో, ఎయిర్ టెల్ నుంచి క్రమంగా మారుతున్నారు. ఈ క్రమంలోనే జియో తన వినియోగదారులను కాపాడుకోవడంతోపాటు మరికొంత మందిని ఆకట్టుకోవడానికి సరికొత్త ప్లాన్ ప్రవేశపెట్టింది. అదే జియో 72 రోజుల ప్లాన్. దీనిలో అనేక ఆకర్షణీయమైన ఫీచర్లను అందిస్తోంది. రూ. 749 ధరకు ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్టీడీ కాల్స్, అలాగే అన్ని నెట్‌వర్క్‌లకు ఉచిత కాలింగ్ అందించబడుతుంది. దీంతోపాటు వినియోగదారులు రోజుకు 100 ఉచిత %మీా%లను పొందుతారు. ఇది వారి అనుభవాన్ని మరింత సౌకర్యవంతం చేస్తుంది.డేటా అలవెన్స్..జియో ఈ ప్లాన్‌లో వినియోగదారులకు 2+దీ రోజువారీ డేటాను కూడా అందిస్తారు. అంటే మొత్తం 144 డేటా. ఈ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే, దీనిలో 20 GB అదనపు డేటాను కూడా అందిస్తున్నారు. ఇది ఇంతకుముందు ఎవరూ అందించని ప్రత్యేక ఆఫర్ కాగా, ఈ ప్లాన్ 5+ ట్రూ డేటా యాక్సెస్‌తో వస్తుంది. ఇది జియో వినియోగదారులకు అత్యాధునిక 5%+% కనెక్టివిటీని అందిస్తుంది.

అదనపు ప్రయోజనాలు..ఈ ప్లాన్‌తో పాటు జియో ఇతర అనేక అదనపు సేవలను కూడా అందిస్తుంది. సబ్‌స్క్రైబర్లు జియో సినిమాకి ఉచిత యాక్సెస్ పొందగలరు. ఇందులో వారు తమకు ఇష్టమైన సినిమాలను, షోలను చూడవచ్చు.

## రెండోరోజూ అదే జోష్.. ఆటో ఎక్స్‌పోలో కొనసాగుతున్నఈవీల జోరు



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశీయ ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీల జోరు కొనసాగుతున్నది. వరుసగా రెండో రోజు శనివారం కూడా ప్రధాన ఆటోమొబైల్ సంస్థలతోపాటు చిన్న స్థాయి సంస్థలు కూడా పలు ఈవీలను ప్రదర్శించాయి. ఈసారి జరుగుతున్న ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చాయి కంపెనీలు. సోలార్‌తో నడిచే ఈవీతోపాటు ప్రీమియం ఈవీ కార్లు, కమర్షియల్ వాహనాలు, ట్రక్కులు, స్కూటర్లు, చిన్న స్థాయి కమర్షియల్ వాహనాలతో ఆటోమొబైల్ ఎగ్జిబిషన్ కళకళలాడింది.

**సోలార్‌తో నడిచే ఈవీ**

ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాజాగా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది వావే మొబిలిటీ. ఈవా పేరుతో విడుదల చేసిన ఈ కారు రూ.3.25 లక్షలు మొదలుకొని రూ.6 లక్షల గరిష్ఠ ధరతో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ సీవోవో విలాస్ దేశ్‌పాండే మాట్లాడుతూ..సోలార్‌తో నడిచే ఈ వాహనానికి దేశీయంగా డిమాండ్ ఉంటుందని ఆశిస్తున్నట్లు, వచ్చే ఏడాది మధ్య నుంచి కమర్షియల్ ఉత్పత్తిని ప్రారంభించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఈ వాహనాన్ని బుకింగ్ చేసుకున్న కస్టమర్లు ఇంచుమించు రెండేండ్లు వేచిచూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది చివరి నుంచి డెలివరీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ వాహనాలు కేవలం పుణె, బెంగళూరు నగరాల్లో మాత్రమే విక్రయించనున్నట్లు చెప్పారు. మూడు రకాల్లో నివా, స్టెల్లా, వెగా పేర్లతో లభించనున్న ఈ కారు ఈ నెల చివరి నుంచి ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**విన్‌ఫాస్ట్ ప్రీమియం ఈవీ కార్లు**

వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆటో..దేశీయ మార్కెట్లోకి రెండు ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో అందుబాటులోకి రానున్న వీఎఫ్ 7, వీఎఫ్ 6 మాడళ్లు కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్లను తయారు చేయడానికి తమిళనాడులో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సీఈవో ఫామ్ సన్హా చౌ తెలిపారు. ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి రానున్న ఈ ప్లాంట్‌తోపాటు కార్లను కూడా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

**మోంత్రా ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు**

దేశీయ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ చిన్న కమర్షియల్ వాహనాలతోపాటు మూడు చక్రాల వాహనాలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చింది మోంత్రా ఎలక్ట్రిక్. 3.5 టన్నుల సరుకును తీసుకెళ్లే ఈ ఎవియేటర్ కమర్షియల్ వాహనాన్ని ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించింది. కేవలం 15 నిమిషాల్లోనే పూర్తిగా రీచార్జికానున్న ఈ మూడు చక్రాల వాహనం వ్యక్తిగత వ్యవస్థాపకులకోసం తీర్చిదిద్దినట్లు వెల్లడించింది.

**న్యూమరస్ ఈ-స్కూటర్**

బెంగళూరుకు చెందిన ఈవీ స్కూటర్ల తయారీ సంస్థ న్యూమరస్ మోటర్స్..దేశీయ మార్కెట్లోకి రూ.1.09 లక్షల విలువైన ఈ-స్కూటర్ డిప్లాస్ మ్యాక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సింగిల్ చార్జింగ్‌తో 140 కిలోమీటర్లు ప్రయాణించే ఈ స్కూటర్ గంటకు 63 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. 3 నుంచి 4 గంటలలోపే బ్యాటరీ పూర్తిస్థాయిలో రీచార్జికానున్నది. ప్రస్తుతం 14 నగరాల్లో మాత్రమే వాహనాలను విక్రయిస్తుండగా, వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి వీటి సంఖ్యను 170కి పెంచుకోనున్నట్లు ప్రకటించింది.

**ఎకా ఎలక్ట్రిక్ ట్రక్కు**

విద్యుత్‌తో నడిచే కమర్షియల్ వాహన తయారీ సంస్థ ఎకా మొబిలిటీ..తాజాగా ఎలక్ట్రిక్ ట్రక్కు, ఆరుగురు కూర్చోవడానికి వీలుండే రవాణా వాహనాన్ని సైతం ఆవిష్కరించింది. ఎకా 55టీ పేరుతో పిలిచే ఈ ఎలక్ట్రిక్ హెవీ-డ్యూటీ ట్రక్కు సింగిల్ చార్జింగ్‌తో 200 కిలోమీటర్లు, 43 వేల కిలోల లోడ్ కెపాసిటీ, ఫాస్ట్-చార్జింగ్ సదుపాయంతో తయారు చేసింది. దేశీయ ఆటోమొబైల్ రంగంపై తమకున్న కమిట్‌మెంట్‌కు ఈ నూతన వాహనాలు నిదర్శనమని, తాజాగా ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

## బంపర్ ఆఫర్.. 1 షేరు కొంటే మరో షేరు ఉచితం.. జనవరి 27 వరకే ఛాన్స్!



**న్యూఢిల్లీ- నవభూమి:**ప్లాస్టిక్ ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ కంపెనీ తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. 1 షేరు కొంటే మరో షేరు బోనస్‌గా వెల్లడించింది. కంపెనీకి చెందిన 1 షేర్ కొనుగోలు చేసినట్లయితే అదనంగా 1 షేర్ బోనస్ రూపంలో అందిస్తామని తెలిపింది. ఇందుకు జనవరి 27 రికార్డ్ తేదీగా తెలిపింది. మరి ఆ కంపెనీ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం. స్మాల్ క్యాప్ కేటగిరీ ప్లాస్టిక్ ప్రొడక్ట్స్ సెక్టార్ కంపెనీ టెక్నో ప్యాక్ పాలిమర్స్ లిమిటెడ్ తమ షేర్ హోల్డర్లకు అదిరే ఆఫర్ ప్రకటించింది. కంపెనీకి చెందిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ తమ వాటాదారులకి బోనస్ షేర్లు జారీ చేసేందుకు ఆమోదం తెలుపినట్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ఈ బోనస్ షేర్ల (%దీశీఅబం ాష్ట్రతీవం%) జారీకి సంబంధించిన గడువును జనవరి 27, 2025గా నిర్ణయించినట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. టెక్నో ప్యాక్ పాలిమర్స్ లిమిటెడ్ రూ. 100 లోపు ధర ఉన్న పెన్నీ స్టాక్.కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. 1:1 రేషియోలో బోనస్ షేర్లు ఇచ్చేందుకు కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సిఫార్స్ చేశారు. దీని అర్థం రికార్డు తేదీ నాటికి రూ. 10 ఫేస్ వ్యాల్యూ గల 1 ఈక్విటీ షేరుని తమ డీమ్యాట్ ఖాతాలో కలిగి ఉన్న వారికి అదనంగా రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉండే 1 ఈక్విటీ షేరు బోనస్ రూపంలో ఉచితంగా జారీ చేస్తారు. ఇందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఇక ఈ బోనస్ షేర్ల జారీకి అర్హులైన వాటాదారులను గుర్తించేందుకు రికార్డు తేదీని జనవరి 27గా నిర్ణయించినట్లు ఫైలింగ్ ద్వారా తెలియజేసింది.స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్ పరిశీలిస్తే టెక్నో ప్యాక్ పాలిమర్స్ లిమిటెడ్ షేరు సుమారు 1.37 శాతం నష్టంతో రూ. 75.80 వద్ద స్థిరపడింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 96 వద్ద ఉండగా.. కనిష్ఠ ధర రూ. 51.15గా ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 3 శాతం లాభాన్ని అందించింది. గత నెల రోజుల్లో సుమారు 1 శాతం లాభపడగా.. గత ఆరు నెలల్లో ఈ షేరు 14 శాతం లాభాన్ని ఇచ్చింది. అదే గత ఏడాది కాలంలో ఈ షేరు 12 శాతం నష్టపోయింది. ఇక గత రెండేళ్లలో 12 శాతం నష్టాన్ని మిగిల్చింది. అయితే ప్రస్తుతం బోనస్ షేర్లు ప్రకటించిన క్రమంలో మళ్లీ ఫోకస్ లోకి వచ్చింది. లాభాల్లో ట్రేడింగ్ అవుతుంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 41 కోట్లుగా ఉంది.టెక్నో ప్యాక్ పాలిమర్స్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ ఇచ్చారు ప్రముఖ రీసెర్చ్ అనలిస్ట్. కొత్త టార్గెట్ ప్రైస్ రూ. 92 గా సూచించారు.

## బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్.. జనవరి 23లోపు ఈ పని చేయకుంటే అకౌంట్ క్లోజ్!



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఈ దిగ్గజ బ్యాంకులో అకౌంట్ ఉన్న వారికి అలర్ట్. జనవరి 23వ తేదీ వరకే అవకాశం ఉంది. ఆలోపు ఇ-కేవైసీ పూర్తి చేయనట్లయితే మీ అకౌంట్ క్లోజ్ అవుతుంది. ఇటీవలే బ్యాంక్ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరి ఆ బ్యాంక్ ఏది? ఎవరెవరు కేవైసీ పూర్తి చేయాలి? అనే వివరాలు తెలుసుకుం దాం. ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంకుకు చెందిన కోట్లాది మంది కస్టమర్లకు బిగ్ బిగ్ అలర్ట్. ఎందుకంటే ఈ బ్యాంకు కస్టమర్లందరి ఖాతాలు ఇప్పుడు రిస్కోలో పడ్డాయి. తమ ఖాతాలకు సంబంధించి ఇ-కేవైసీ (నో యువర్ కస్టమర్) అప్డేట్ చేయాలని బ్యాంక్ హెచ్చరికలు జారీ చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను అనుసరించి ఇబ్బందులు లేకుండా ట్రాన్సాక్షన్లు జరిగేందుకు కేవైసీ అప్డేట్ తప్పనిసరిగా పేర్కొంది. అందుకు జనవరి 23, 2025 వరకు గడువు ఇచ్చింది. జనవరి 23వ తేదీలోపు కేవీసీ పూర్తి చేయని ఖాతాలు క్లోజ్ కానున్నాయి.పీఎన్‌బీ కేవైసీ పాలసీ అప్డేషన్ ప్రకారం.. ‘ కేవైసీ కాలానుగుణ అప్డేట్ కోసం బ్యాంక్ రిస్క్ ఆధారిత విధానాన్ని అవలంబించింది. ఇందులో భాగంగా హైరిస్క్ కస్టమర్లు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా కేవైసీ అప్డేట్ చేయాలి. మీడియం రిస్క్ కస్టమర్లు ప్రతి 8 ఏళ్లకు కనీసం ఒకసారైనా కేవైసీ పూర్తి చేయాలి. తక్కువ రిస్క్ ఉండే కస్టమర్లు పదేళ్లలో ఒకసారైనా కేవైసీ చేయాలి.’ అని బ్యాంక్ తెలిపింది. నవంబర్ 30, 2024 వరకు ఎవరైతే కేవైసీ అప్డేట్ చేయలేదో వారందరూ వెంటనే పూర్తి చేయాలని బ్యాంక్ స్పష్టం చేసింది. ఇచ్చిన గడువులోపు కేవైసీ పూర్తి చేయని ఖాతాలపై ఆంక్షలు విధిస్తామని హెచ్చరించింది.

**పీఎన్‌బీ కేవైసీ స్టేటస్ తెలుసుకోవడమెలా?**

ముందుగా పీఎన్‌బీ పోర్టల్‌లోకి లాగిన్ కావాలి.

ఆ తర్వాత పర్సనల్ సెట్టింగ్స్ ఆప్షన్‌లో కేవైసీ స్టేటస్ ఎంచుకోవాలి.

కేవైసీ స్టేటస్ పై క్లిక్ చేయగానే స్క్రీన్‌పై వివరాలు కనిపిస్తాయి.

పీఎన్‌బీ వన్ యాప్ ద్వారా ఇ-కేవైసీ ప్రాసెస్.. బ్యాంక్ కస్టమర్లకు పీఎన్‌బీ వన్ యాప్ ద్వారా ఇ-కేవైసీ పూర్తి చేయవచ్చు.

అందుకు ముందుగా %ూచీదీ ూచీజు% యాప్ లోకి లాగిన్ కావాలి.

కేవైసీ స్టేటస్ తెలుసుకోవాలి.

ఒకవేళ పెండింగ్లో ఉంటే అప్డేట్ కేవైసీపై క్లిక్ చేయాలి.

ఓటీపీ ఆధారిత ఆధార్ అథెంటికేషన్ ద్వారా కేవైసీ పూర్తి చేయాలి.

## యూఎస్ డాలర్ బలోపేతం.. భారత్ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.44,396 కోట్ల ఉపసంహరణ..!



**న్యూఢిల్లీ- నవభూమి:**దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) ఈ నెలలో రూ.44,396 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. దేశీయంగా కార్పొరేట్ సంస్థల తృతీయ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉంటాయన్న అంచనాల మధ్య అమెరికా డాలర్, యూఎస్ బాండ్లు బలోపేతం కావడంతో విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తున్నారు. గత నెలలో రూ.15,446 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టారు. దేశీయ, అంతర్జాతీయ ఒడిదొడుకుల నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది.మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఇండియా మేనేజర్ రీసెర్చ్- అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాత్సవ స్పందిస్తూ ‘ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతున్నా కొద్దీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు ఉపసంహరిస్తూనే ఉంటారు. ఆర్థిక వృద్ధిరేటుపై అనిశ్చితి, బలహీన ఆర్థిక ఫలితాలు దీనికి దోహద పడతాయి’ అని వ్యాఖ్యానించారు. ఈ నెల 17 వరకూ ఎఫ్‌పీఐలు రూ.44,396 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ నెల రెండో తేదీ మినహా ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో షేర్లు విక్రయిస్తూనే ఉన్నారు.జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ వీకే విజయకుమార్ మాట్లాడుతూ ‘అమెరికా డాలర్ బలోపేతం కావడం, యూఎస్ బాండ్ల విలువ పెరగడం వల్ల ఎఫ్‌పీఐలు నిత్యం ఈక్విటీ మార్కెట్లలో వాటాలను విక్రయించడానికి కారణం. యూఎస్ డాలర్ ఇండెక్స్ 109 ఎగువన, పదేండ్ల గడువు గల యూఎస్ బాండ్ల విలువ 4.6 శాతం వృద్ధి చెందడం వల్లే భారత్ వంటి అత్యంత ఖర్చుతో కూడుకున్న మార్కెట్ నుంచి ఎఫ్‌పీఐలు వాటాలను ఉపసంహరించడానికి కారణం’ అని చెప్పారు. యూఎస్ బాండ్లు ఆకర్షణీయంగా ఉండటంతో డెట్ మార్కెట్ నుంచి కూడా ఎఫ్‌పీఐలు నిధులు ఉపసంహరిస్తున్నారు. డెట్ మార్కెట్లో సాధారణ పరిమితి రూ.6,176 కోట్ల నుంచి ఎఫ్‌పీఐలు రూ. 4,848 కోట్లు ఉపసంహరించారు.దేశీయంగా వినియోగం వృద్ధి చెందడంతోపాటు మౌలిక వసతుల ప్రాజెక్టులపై పెరుగుతున్న పెట్టుబడులు, జీడీపీ వృద్ధి, కార్పొరేట్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల్లో వృద్ధి ఉంటే దేశీయ మార్కెట్లోకి ఎఫ్‌పీఐ పెట్టుబడులు వస్తాయని వాటర్ ఫీల్డ్ అడ్వైజర్స్ లిస్టెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ డైరెక్టర్ విపుల్ భోవర్ అంచనా వేశారు. విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో పెట్టుబడులపై ఆచితూచి స్పందించే వైఖరి అనుసరిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ కేవలం రూ.427 కోట్ల విదేశీ పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. గతేడాది రూ.1.71లక్షల కోట్ల ఎఫ్‌పీఐ పెట్టుబడులు వచ్చాయి. అమెరికా, బ్రిటన్, ఈయూ వంటి కేంద్రీయ బ్యాంకులు వడ్డీరేట్లు పెంచిన 2022లో దేశీయ మార్కెట్ల నుంచి రూ.1.21లక్షల కోట్ల పెట్టుబడులను ఎఫ్‌పీఐలు ఉపసంహరించారు.

## బడ్జెట్‌లో ‘బంగారం’పై సుంకాల పెంపు..



**న్యూఢిల్లీ- నవభూమి:**బంగారం కొనుగోలుదారులకు ఇప్పటికే ధరల షాక్ తగులుతోంది. ఇప్పుడు మరో పిడుగు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే వార్షిక బడ్జెట్‌లో బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని పెంచాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే బంగారం ధరలు మరింత పెరగనున్నాయి. మరి బడ్జెట్‌కి ముందే కొనుగోలు చేయడం మంచిదా? బులియన్ మార్కెట్ నిపుణులు ఏమంటున్నారు?

: భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో బంగారానికి విడదీయలేని బంధం ఉంది. పండగలు, శుభకార్యాలు, పర్వదినాల్లో బంగారం ఉండాల్సిందే. ఇక మహిళలు ఆభరణాలుగా ధరిస్తుంటారు. ఎంత ఎక్కువ బంగారం ఉంటే అంత గౌరవంగా భావిస్తారు. దీంతో మన దేశానికి పెద్ద ఎత్తున బంగారం దిగుమతి అవుతుంది. ఇటీవలి కాలంలో చూసుకుంటే బంగారం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. మరీ ఈ 2025 కొత్త ఏడాది మొదలైన తొలి మూడు వారాల్లో చూస్తే బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఇప్పుడు మరో పిడుగు పడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీ రూపంలో పసిడి కొనుగోలుదారుల నెత్తిన పిడుగు పడేలా చేసే సూచనలు కనిపిస్తున్నాయి. యూనియన్ బడ్జెట్ 2025లో బంగారంపై కస్టమ్స్ డ్యూటీ పెంపు ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే బంగారం ధరలకు రెక్కలు రానున్నాయి. ప్రస్తుతం ఉన్న రేటు వద్ద బంగారం కొనుగోలు చేయడం వ్యూహాత్మక అడుగుగా బులియన్ మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఆదివారం జనవరి 19వ తేదీన బంగారం ధరలు స్వల్పంగా దిగివచ్చాయి. మళ్లీ పెరగక ముందే కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక బడ్జెట్లో సుంకాలు పెంచితే ఒక్కసారిగా గోల్డ్ రేట్లు ఆకాశాన్ని తాకుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జులై 23, 2024న ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. దీంతో బంగారం ధరలు భారీగా దిగివచ్చాయి. అయితే, ఆ తర్వాత ఆగస్టు 2024 నెలలో చూస్తే బంగారం దిగుమతులు 104 శాతం పెరిగి 10.06 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అదే సమయంలో భారత దేశం నుంచి రత్నాలు, నగల ఎగుమతులు 23 శాతం పడిపోయి 1.99 బిలియన్ డాలర్లకు తగ్గినట్లు ఓ నివేదిక తెలిపింది. చివరి బడ్జెట్‌లో కస్టమ్స్ డ్యూటీ తగ్గించి బంగారం ధరలను స్థిరీకరణ చేసేందుకు కేంద్రం ప్రయత్నించింది. యితే, దిగుమతి సుంకాలు తగ్గించడంతో వినియోగం భారీగా పెరిగింది. అది దేశ వాణిజ్య లోటును భారీగా పెంచింది. ప్రపంచంలోనే అత్యధిక బంగారం దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది.బడ్జెట్ 2025కి ముందే కొనడం మంచిదా?

గత వారంలో చూస్తే డాలర్ పుంజుకున్నప్పటికీ బంగారం ధరలు పెరిగాయి. స్పాట్ మార్కెట్ నుంచి డిమాండ్ ఉండడం, డొమెస్టిక్ ఈక్విటీ మార్కెట్లు బలహీనపడడంతో బంగారం ధరలు పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. గత వారంలో బంగారం ధరలు 1 శాతం మేర పెరిగాయి. ఎంసీఎక్స్ మార్కెట్లో గత శుక్రవారం బంగారం ధర 10 గ్రాములకు రూ.79,010 వద్ద ముగిసింది. ఇప్పుడు ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీ పెంచినట్లయితే బంగారం ధర మరింత పెరగనుంది. పెరుగుతున్న బంగారం దిగుమతులను నియంత్రించేందుకు కస్టమ్స్ డ్యూటీ పెంచే అవకాశాలే అధికంగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఇప్పుడు ధరలు తక్కువగా ఉన్నప్పుడు కొనడమే వ్యూహాత్మక అడుగుగా సూచిస్తున్నారు.అయితే, బంగారం ధరల పెరుగుదలకు కేవలం కస్టమ్స్ డ్యూటీ పెంపు ఒక్కటే కారణం కాదని నిపుణులు అంటున్నారు. ఒక వేళ ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీలో ఎలాంటి మార్పులు చేయకపోయినా బంగారం ధరలు పెరిగే అవకాశం ఉందంటున్నారు. ప్రపంచ భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు అందుకు కారణం కానున్నాయని చెబుతున్నారు.

## పసిడి ప్రియులకు అలర్ట్.. బంగారం కొనేందుకు ఇదే బెస్ట్ టైమ్



**న్యూఢిల్లీ- నవభూమి:**బంగారం ధరలు కొన్నాళ్ళుగా షాకుల మీద షాకులు ఇస్తున్నాయి. కొత్త సంవత్సరం ఆరంభం నుంచి కొండెక్కి కూర్చుంది పసిడి. ఏకంగా రూ.80 వేల మార్క్ దాటేసి గోల్డ్ లవర్స్‌ను భయపెట్టింది. గతేడాది ఆఖరి వరకు బంగారం ధరలు తగ్గుతూ వచ్చాయి. దీంతో కొనేందుకు మహిళలతో పాటు పసిడి ప్రియులు ఎగబడ్డారు. అయితే న్యూ ఇయర్ స్టార్ట్ అయిన దగ్గర నుంచి గోల్డ్ ఆగడం లేదు. తగ్గేదేలే అంటూ పరుగులు పెడుతోంది. అటు వెండి కూడా రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో ఇవాళ బంగారం ధరలు స్వల్పంగా తగ్గి ఊరటను ఇచ్చాయి. ప్రస్తుతం గోల్డ్ రేట్ ఎంత ఉందో ఇప్పుడు చూద్దాం..అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గత కొన్ని రోజులుగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు ఎట్టకేలకు తగ్గాయి. 5 రోజుల తర్వాత పసిడి కాస్త దిగొచ్చింది. జనవరి 19వ తేదీ, ఆదివారం నాడు హైదరాబాద్ మార్కెట్‌లో 22 క్యారెట్ల బంగారం తులం ధర రూ.150 మేర తగ్గి.. రూ.74 వేల 350 దగ్గరకు దిగొచ్చింది. అదే 24 క్యారెట్ల మేలిమి పసిడి ధర ఇవాళ రూ.160 మేర తగ్గి.. 10 గ్రాముల రేటు రూ.81 వేల 110 వద్ద ట్రేడింగ్ అవుతోంది. గోల్డ్ రేట్ తగ్గినా సిల్వర్ రేట్ మాత్రం స్థిరంగానే ఉండటం గమనార్హం. ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.1,04,000 దగ్గర అమ్ముడవుతోంది. పైన పేర్కొన్న బంగారం, వెండి ధరల్లో ఎలాంటి పన్నులు, చార్జీలు లేవు. వాటిని కలిపితే ప్రాంతాలను బట్టి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఆదివారం ఉదయానికి సంబంధించిన రేట్స్ ఇవి. ఒక్కోసారి మధ్యాహ్నానికే ధరల్లో హెచ్చుతగ్గులు వచ్చే చాన్స్ ఉంటుంది. కావున కొనుగోలు చేసే ముందు స్థానికంగా ధరలు తెలుసుకోవడం ఉత్తమం.

## ఇన్ఫీ టీసీఎస్‌లకు భారీ లాస్.. టాప్-10 సంస్థల్లో ఆరింటి ఎం-క్యాప్ రూ.1.71లక్షల కోట్లు ఆవిరి..!




**న్యూఢిల్లీ- నవభూమి:**గతవారం దేశీయ స్టాక్‌మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 1.71,680.42 కోట్లు ఆవిరైంది. ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 759.58 పాయింట్లు (0.98శాతం), ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 228.3 పాయింట్లు (0.97 శాతం) నష్టంతో ముగిశాయి. బీఎస్ఈ-10 సంస్థల్లో ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసె (టీసీఎస్), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పతనమైంది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభ పడ్డాయి.ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,948.4 కోట్ల నుంచి రూ.7,53,678.38 కోట్లకు పతనమైంది. ఇన్ఫోసిస్ డిసెంబర్ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు వెల్లడించిన తర్వాత శుక్రవారం ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో ఇన్ఫోసిస్ షేర్లు దాదాపు ఆరు శాతం నష్టపోయాయి. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.50,598.95 కోట్లు పతనమై రూ.14,92,714.37 కోట్లకు చేరుకుంది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.20,605.92 కోట్లు కోల్పోయి రూ.5,53,152.52 కోట్లతో సరిపెట్టుకున్నది.ఐసీఐసీఐ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,005.84 కోట్ల నష్టంతో రూ.8,65,495.17 కోట్లకు పడిపోయింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.15,640.8 కోట్ల నష్టంతో రూ.12,51,799.81 కోట్లకు చేరుకుంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.5,880.51 కోట్లు కోల్పోయి రూ.5,50,702.93 కోట్లకు పరిమితమైంది.మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.79,773.34 కోట్ల వృద్ధితో రూ.17,60,967.69 కోట్లకు పెరిగింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.18,697.08 కోట్లు పుంజుకుని రూ.6,81,930.22 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.9,993.5 కోట్లు పెరిగి రూ.5,40,724.05 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.7,080.98 కోట్లు పెరిగి రూ. 9,27,014.97 కోట్లకు చేరింది.గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అతిపెద్ద సంస్థగా నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హెచ్‌యూఎల్, ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.



## రెండు బైబుల్స్‌తో ట్రంప్ ప్రమాణం



అమెరికా 47వ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఈ నెల 20న సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సైతం ప్రమాణస్వీకారం చేస్తారు. యూఎస్ కాపిటల్ ఈ కార్యక్రమానికి వేదిక కానున్నది. ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రెండు బైబిల్స్‌ను ఉపయోగించబోతున్నట్లు సమాచారం. ఇందులో ఓ బిబైల్‌ను ఆయనకు తల్లి బహుమతిగా ఇచ్చింది. ట్రంప్ 1955లో న్యూయార్క్‌లోని జమైకాలోని సండే చర్చిల్ స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సందర్భంలో బైబిల్‌ను గిఫ్ట్ ఇచ్చారు.
ఇక రెండో బైబిల్ గురించి చెప్పాలంటే.. ఆ బైబిల్‌ను లింక్ లింకన్ బైబిల్‌గా పిలుస్తారు. అమెరికా తొలి అధ్యక్షుడు అబ్రహం లింకన్ 1861లో అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం సమయంలో ఆ బిబైల్‌ను ఉపయోగించారు. అయితే, ఈ బిబైల్‌ను ఇప్పటి వరకు మూడుసార్లు మాత్రమే ఉపయోగించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా రెండుసార్లు అదే బైబిల్‌తో ప్రమాణస్వీకారం చేశారు. అలాగే, 2017లో డోనాల్డ్ ట్రంప్ మూడోసారి ఈ బైబిల్‌పై ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్న జేడీ వాన్స్ సైతం ప్రమాణస్వీకారం సందర్భంగా తనకు తల్లి ఇచ్చిన బైబిల్‌ను ఉపయోగించనున్నారు. ఆయన అమ్మమ్మ బైబిల్‌ను తల్లికి ఇవ్వగా.. ఆ బైబిల్‌ను ఫ్యామిలీ బైబిల్‌గా పిలుస్తారు.

## గోమూత్రం తాగితే జ్వరం నయం... తెరపైకి సూడో సైన్స్ ప్రచారం!!



**న్యూఢిల్లీ- నవభూమి:**గోమూత్రం తాగితే జ్వరం నయమైపోతుందని.. అప్పుడప్పుడూ గోమూత్రం తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ కామకోటి వ్యాఖ్యానించారు! ఈ వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర చర్చ మొదలయ్యింది. ఈ సమయంలో కామకోటి వ్యాఖ్యలను సూడో సైన్స్ ప్రచారం అంటూ విమర్శలు మొదలైపోయాయి. . ఈ నెల 15న కనుమ సందర్భంగా చెన్నై వెస్ట్ మాంబళంలోని గోశాలలో జరిగిన గోపూజ కార్యక్రమంలో కామకోటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన తండ్రి.. జ్వరం ఉందని, వైద్యుడి వద్దకు వెళ్లమంటారా అని ఓ సన్యాసిని అడిగారని.. గోముత్రం తాగితే తగ్గిపోతుందని ఆ సన్యాసి చెప్పారని తెలిపారు. ఆ సన్యాసి చెప్పినట్లు తన తండ్రి గోమూత్రం తీసుకున్న 15 నిమిషాల్లోపు జ్వరం తగ్గిపోయిందని కామకోటి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా... గోమూత్రం అతిపెద్ద ఔషధమని, శరీరానికి హాని కలిగించే బాక్టీరియాలకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఉందని పేర్కొన్నారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా బలమైన చర్చ మొదలైంది. ఇలా ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ గోమూత్రం తాగితే జ్వరం తగ్గుతుందని వ్యాఖ్యానించడంపై నెట్టింట చర్చ జరుగుతున్న వేళ.. కాంగ్రెస్ నాయకుడు కార్తి పీ చిదంబరం స్పందించారు. ఈ సందర్భంగా కామకోటి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందిస్తూ.. ఇది సూడో సైన్స్ ప్రచారం అంటూ వ్యాఖ్యానించారు.
మహాకుంభమేళా ప్రమాదస్థలికి యోగి

## మహాకుంభమేళా ప్రమాదస్థలికి యోగి

**ప్రయాగ్‌రాజ్- నవభూమి:**మహాకుంభమేళా లో భారీ అగ్నిప్రమాదం జరగడంతో ప్రమాదస్థలికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హుటాహుటిన చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించారు. గీతాప్రెస్‌కు చెందిన సెక్టార్ 19లో ఆదివారం మధ్యాహ్నం 4.30 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. మంటలు సమీపంలోని 10 టెంట్లకు పాకడంతో పోలీసులు, స్థానిక యంత్రాంగం అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసినట్టు ప్రయాగ్‌రాజ్ జిల్లా మెజిస్ట్రేట్ రవీంద్ర కుమార్ తెలిపారు. ప్రమాదంలో గాయపడినట్టు సమాచారం లేదని తెలిపారు. సెక్టార్ 19లో రెండు, మూడు సిలిండెర్లు పేలడంతో క్యాంప్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగినట్టు ఏడీజీ భాను భాస్కర్ చెప్పారు. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడినట్టు సమాచారం లేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు. ఘటనపై విచారణ జరుపుతున్నట్టు తెలిపారు. మహాకుంభమేళాలో అగ్నిప్రమాద ఘటనపై మహాకుంభ్ 2025 అధికారిక "ఎక్స్"లో విచారం వ్యక్తం చేసింది. ఈ ఘటన అందరికీ దిగ్భ్రాంతి కలిగించిందని, అధికార యంత్రాంగం వెంటనే సహాయక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపింది. మహాకుంభ్‌కు హాజరైన భక్తులను గంగామాత చల్లగా కాపాడాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపింది. జనవరి 13వ తేదీ పుష్యమాస పౌర్ణమిన 45 రోజుల మహాకుంభ మేళా ప్రారంభమైంది. ఇంతవరకూ 7.72 కోట్ల మంది భక్తులు త్రివేణిసంగమంలో పవిత్ర స్నానాలు చేశారు. 40 కోట్ల మందికి పైగా దేశ, విదేశీయులు ఈ మహోత్సవంలో పాల్గొంటారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## శుభలేఖలు పంచుతూ.. మృతు ఒడిలోకి..



**న్యూఢిల్లీ- నవభూమి:**మరికొద్ది రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కనున్నాడు. ఆ క్రమంలో తన వివాహ వేడుకకు బంధుమిత్రులను ఆహ్వానించాలని నిర్ణయించాడు. అందులోభాగంగా శుభలేఖలు ఇచ్చి.. వారిని స్వయంగా ఆహ్వానించేందుకు బయలుదేరాడు. అలా వెళ్లిన అతడిని మృత్యువు.. అగ్నిప్రమాదం రూపంలో కబళించింది. ఈ దారుణ సంఘటన దేశ రాజధాని న్యూఢిల్లీలో చోటు చేసుకొంది. ఇంతకీ ఏం జరిగిందంటే..? గ్రేటర్ నోయిడాలోని నవాడాకు చెందిన అనిల్‌కు ఇటీవల వివాహం నిశ్చయమైంది. ఫిబ్రవరి 14వ తేదీ అతడి వివాహం.
ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం.. అంటే జనవరి 18వ తేదీ అతడు ఆహ్వాన పత్రికలు తీసుకొని బంధుమిత్రులను ఆహ్వానించేందుకు బయలుదేరాడు. ఆ క్రమంలో ఘాజీపూర్ బాబా బోకే హాల్ సమీపంలో అతడు ప్రయాణిస్తున్న కారు అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకొన్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో దాదాపుగా అగ్నికి ఆహుతి అయిన అతడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం.. ప్రభుత్వాసుపత్రికి తరలించారు.
మరోవైపు.. ఆహ్వాన పత్రాలు తీసుకు వెళ్లిన అనిల్‌కు.. కుటుంబ సభ్యులు.. అతడి సెల్‌కు పలుమార్లు ఫోన్ చేశారు. కానీ అతడి నుంచి స్పందన లేదు. దీంతో వారంతా తీవ్ర ఆందోళన చెందుతోన్నారు. అయితే రాత్రి 11.30 గంటలకు పోలీసులు అనిల్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి.. జరిగిన విషయాన్ని వివరించారు. దీంతో వారంతా కన్నీరుమున్నీరవుతూ.. ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.

## ఫుట్‌బాల్ కోసం 30లక్షల వీధి కుక్కల హతం


**రబాట్- నవభూమి:** 2030లో మొరాకో దేశం స్పెయిన్, పోర్చుగల్‌లతో కలిసి ఫుట్‌బాల్ ప్రపంచ కప్ పోటీలను నిర్వహించనుంది. దానికి సన్నాహాల్లో భాగంగా 30 లక్షల వీధికుక్కలను నిర్మూలించాలని ప్రతిపాదించింది. ఇప్పటి నుంచే వాటికి విషపదార్థాలు ఇవ్వడం, కాల్చి చంపడం, ఇనుప రాడ్లతో తీవ్రంగా కొట్టడం ద్వారా చంపడం ప్రారంభించింది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా జంతుప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మహాకుంభమేళా... 6.8 కిలోల బంగారంతో ప్రత్యేక ఆకర్షణగా 'గోల్డెన్ బాబా'



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**పపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమంగా గుర్తింపు పొందిన ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ ఏడాది 40 కోట్ల మందికిపైగా వస్తారన్న అంచనాలతో ఏర్పాట్లను ఘనంగా చేసింది యూపీలో యోగి ఆదిత్య నాథ్ ప్రభుత్వం. వారం రోజుల్లో మొత్తం 9 కోట్ల మంది భక్తులు వచ్చినట్టు అధికారులు వెల్లడించారు. అయితే, ఈ వేడుకలో స్వామీజీలు, బాబాలు మాత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరిని చూసేందుకు భక్తులు ఎగుబడుతున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు దాదాపు 9 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేసినట్టు అధికారులు తెలిపారు. అయితే, ఈ ఆధ్యాత్మిక సంగమంలో పలువురు సాధువులు, సన్యాసులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. తలపై బార్లీ పండిస్తూ ఒకరు.. చిత్రవిచిత్ర వేషధారణలతో ఒకరు ఇలా సోషల్ మీడియాలో వీరు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నారు. ఓ బాబా ఏకంగా ఆరున్న కిలోలకుపైగా బంగారు ఆభరణాలను ధరించి కుంభమేళాలో సందడి చేస్తున్నారు. కేరళకు చెందిన ఆ స్వామీజీని ఇప్పుడు 'గోల్డెన్ బాబా'గా పిలుచుకుంటున్నారు.
నిరంజన్ అఖాడాకు చెందిన మహా మండలేశ్వర్ నారాయణానంద్ గిరి మహారాజ్ నిరంజనీ.. విలువైన రాళ్లు, వజ్రాలు పొదిగిన బంగారు ఆభరణాలను ధరించి కుంభమేళాకు విచ్చేశారు. వీటిని వివిధ దేవతలకు గుర్తుగా ధరించానని, దీని వల్ల తనకు పాజిటివ్ ఎనర్జీ వస్తుందని ఆయన తెలియజేశారు. "నా పేరు శ్రీశ్రీ 1008 శ్రీవిభూషిత్ స్వామి నారాయణ్ నంద్ గిరిజీ మహారాజ్.. మాది కేరళ.. ఈ స్వర్ణాభరణాలు వివిధ దేవతలకు గుర్తుగా ధరించాను... శివుడు, నరసింహ స్వామి, కుమారస్వామి, భద్రకాళి సహా ఇతర దేవతలు.. రుద్రాక్షలు, పగడాలు, రూబీలు, పచ్చలు, ఇంద్రనీలమణులు పొదిగిన ఈ ఆభరణాల నుంచి నాకు పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. నా ఒంటిపై మొత్తం 6.8 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయి.. గత 15 ఏళ్లుగా వీటిని ధరిస్తున్నా.. ఇందులో శ్రీ యంత్రం చిహ్నం కూడా ఉంది.. ఈ రుద్రాక్షలను మా నాన్న ఇచ్చారు.. పూజల్లోనూ వీటిని వినియోగిస్తాంటాను.. కేరళలో సనాతన ధర్మ ఫౌండేషన్ ఛైర్మన్‌గా నేను సేవలు అందిస్తున్నా' అని నిరంజనీ బాబా తన గురించి చెప్పుకొచ్చారు.
మరోవైపు, జూనా అఖాడాకు చెందిన ఐఐటీ బాబా అలియాస్ అభయ్‌సింగ్ ఆశ్రమం నుంచి వెళ్లిపోయారంటూ జరగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తన మానసిక స్థితి సరిగా లేదని, డ్రగ్స్ తీసుకొంటున్నారని ఆశ్రమ వర్గాలు ఆరోపించాయి. ఈ విషయం అందరికీ తెలియడంతో అభయ్‌గ్ ఆశ్రమం విడిచివెళ్లినట్లు పేర్కొన్నాయి. అయితే, ఈ ఆరోపణలను తోసిపుచ్చిన బాబా.. తనకు పేరు రావడంతోనే ఇలాంటి లేనిపోని నిందలు వేస్తున్నారని చెప్పారు. నేను ఫేమస్ కావడాన్ని వారు జీర్ణించుకోలేక రాత్రికి రాత్రి ఆశ్రమం నుంచి వెళ్లగొట్టారన్నారు. నా మానసిక స్థితి సరిగా లేదని సర్టిఫికెట్ ఇవ్వడానికి వారెవరు? అని ఈ ఐఐటీ బాబా ప్రశ్నించారు.

## ఏరో ఇండియా షో.. చికెన్, మటన్ విక్రయాలు బంద్.. ఎందుకంటే?



**బెంగళూరు - నవభూమి:**బెంగళూరు వేదికగా దేశంలోనే అతిపెద్ద విమానయాన ప్రదర్శనకు ఏర్పాట్లు చకా చకా జరుగుతున్నాయి. ఫిబ్రవరి 10 నుంచి ఐదు రోజులపాటు యలహంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఏరో ఇండియా షో 2025 జరగనుంది. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంతంలో చికెన్, మటన్, చేపలు వంటి మాంసాహారం విక్రయాలు నిషేధించారు. చికెన్, మటన్ షాపులలో వీటి అమ్మకాలు బంద్ చేయాలని.. హోటళ్లలోనూ ఇలాంటి నాజ్ వెజ్ వంటకాలను బంద్ చేయాలని బీబీఎంపీ అధికారులు ఆదేశించారు. ఇందుకు కారణాలు కూడా వెల్లడించారు. కర్ణాటక రాజధాని బెంగళూరు వేదికగా ఏరో ఇండియా షో జరగనుంది. ఫిబ్రవరి 10 నుంచి 14 వరకూ ఈ ఎయిర్ షో జరుగుతోంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బృహత్ బెంగళూరు మహానగరపాలక సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. యలహంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ చుట్టూ మాంసం దుకాణాలలో మాంసం విక్రయాలు ఆపేయాలని బీబీఎంపీ ఆదేశించింది. యలహంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ చుట్టుపక్కల 13 కిలోమీటర్ల పరిధిలోని చికెన్, మటన్ షాపులలో మాంసం విక్రయాలపై నిషేధం విధించింది. చికెన్, మటన్ దుకాణాలతో పాటుగా నాన్ వెజ్ వంటకాలు అందించే హోటళ్లు, రెస్టారెంట్లు కూడా బీబీఎంపీ ఆదేశాలను అమలు చేయాల్సి ఉంటుంది. జనవరి 23 నుంచి ఫిబ్రవరి 17 వరకు యలహంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ చుట్టూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.
అయితే ఎయిర్ షోకు, చికెన్, మటన్ షాపులకు లింకేమిటని.. చాలా మందికి అనుమానాలు వస్తున్నాయి. ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఎయిర్ షో జరిగితే, చికెన్ షాపులు, మటన్ దుకాణాలలో మాంసం విక్రయాలు ఎందుకు బంద్ చేయాలని.. హోటళ్లలో ఎందుకు నాన్ వెజ్ ఫుడ్ అందించకూడదనే దౌటనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ అనుమానాలకు బీబీఎంపీ అధికారులు క్లారిటీ ఇస్తున్నారు. చికెన్, మటన్ షాపులు వంటి మాంసాహారం విక్రయించే చోట్ల గద్దలు, డేగలు వంటివి తిరుగుతుంటాయని.. అందుకే ఆంక్షలు విధించినట్లు చెప్తున్నారు. ఈ గద్దలు, డేగలు ఎయిర్ షో జరిగే సమయంలో ఆ ప్రాంతంలోకి వస్తే ప్రమాదాలు జరుగుతాయనే ఉద్దేశంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బీబీఎంపీ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. బీబీఎంపీ నిర్ణయానికి ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. అలాగే ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
మరోవైపు 1996 నుంచి బెంగళూరులో ఎయిర్ షో నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 14 ఎయిర్ షోలు నిర్వహించారు. ఫిబ్రవరి 10 నుంచి 14 వరకూ ఐదు రోజుల పాటు యలహంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఏరో ఇండియా 2025 ప్రదర్శన జరుగుతోంది. ఏరో ఇండియా షో దేశంలోనే అతిపెద్ద విమానయాన ప్రదర్శనగా చెప్తుంటారు. ఫిబ్రవరిలో జరిగే ఎయిర్ షోలో సుమారుగా 800 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 53 విమానాలు పాల్గొంటాయని.. 7 లక్షలమంది సందర్శకులు వస్తారని అధికారుల అంచనా. రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు, అంకుర పరిశ్రమలు, విదేశీ పెట్టుబడిదారులు ఇలా చాలా మంది ఈ ఎయిర్ షోకు హాజరవుతారు. ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## దారుణం... పిల్లలకు గంజాయి ఇచ్చి దారుణాలు!



**న్యూఢిల్లీ- నవభూమి:**గంజాయి విచ్చల విడిగా వ్యాపించిందని.. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా యువత దీనికి బానిసవుతున్నారనే కథనాలు నిత్యం వినిపిస్తూనే ఉన్న సంగతి తెలిసిందే. ఇదంతా గత ప్రభుత్వం పనే అని నేటి ప్రభుత్వ పెద్దలు అంటే.. అధికారంలోకి వచ్చి 7 నెలలు అయినా ఈ తరహా మాటలు ఏమిటో అని పాత ప్రభుత్వ శ్రేణులు స్పందిస్తున్నాయి. గంజాయిని అరికట్టడం కోసం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తున్నట్లు ఏపీ హోంమంత్రి అనిత చెబుతున్నారు. ఏది ఏమైనా... ఆరోపణలు, ప్రత్యారోపణల సంగతి అలా ఉంచితే... తాజాగా ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. పల్నాడు జిల్లాలో పిల్లలకు గంజాయి అలవాటు చేసి, వారితో దొంగతనాలు చేయిస్తున్న దారుణం వెలుగులోకి వచ్చింది. . తనను గంజాయికి మత్తులోకి దించి.. దొంగతనాలు చేయిస్తున్నారని.. చేయను అని అంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని.. పోలీసులకు చెప్పినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల నరసరావుపేటకు చెందిన ఓ బాలుడు మీడియా ఎదుట వాపోయిన సంగతి తెలిసిందే. దీంతో.. ఒక్కసారిగా ఈ విషయం వైరల్ గా మారింది. ఈ సందర్భంగా స్పందించిన ఆ బాలుడి తల్లి కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా... నరసరావుపేట టౌన్ కి చెందిన షారూఖ్, ఫారుఖ్ లతో పాటు రాధిక అనే ఓ మహిళ ఈ పనులకు పాల్పడుతున్నారని.. ఈ క్రమంలోనే తన కుమారుడికి గంజాయి అలవాటు చేశారని.. ఆ మత్తులో చోరీలు చేయిస్తున్నారని వాపోయారు. తమకేం తెలియదన్న హోంశాఖ ఇదే సమయంలో తన కుమారుడితో పాటు మరో 10 - 15 మంది మైనర్లనూ ఈ రొంపిలోకి దింపారని ఆమె తెలిపారు. ఈ క్రమంలో విజయవాడలోని జువైనల్ హోమ్ లో మూడు నెలల జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తన కుమారుడిని మళ్లీ ఆ రొంపిలోకి లాగుతున్నారని.. దొంగతనాలు చేయాలని బలవంతం చేస్తున్నారని వెల్లడించారు! ఈ సమయంలో... గతంలో జరిగిందేదో జరిగింది, ఇకపై తమను వదిలేయాలని కోరినప్పటికీ కనికరించడం లేదని.. చంపుతామని బెదిరిస్తున్నారని.. దీనిపై పోలీసులు పట్టించుకోలేదని.. అందుకే ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లూ ఆమె తెలిపారు. దీంతో.. ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.

## 'ఐఐటీయన్ బాబా'కు మతిస్థిమితం లేదా?.. పంపించేశారంట!



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కొనసాగుతున్న మహాకుంభ మేళా అంగరంగ వైభవంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఈ మహాకుంభ మేళాలో వెరైటీ వెరైటీ సాధువులు, స్పెషల్ క్వాలిఫైడ్ సన్యాసులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారని అంటున్నారు. వారిలో ఒకరు అభయ్ సింగ్ అలియాస్ ఐఐటీయన్ బాబా. ఈ సమయంలో ఇతడి గురించి ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. . యూపీలోని ప్రయాగ్ రాజ్ లో కొనసాగుతున్న మహాకుంభ మేళాలో వెరైటీ సాధువులు, సన్యాసులు హల్ చల్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వీరంతా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఈ సమయంలో ఐఐటీ బాంబేలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చదువుకుని బాబాగా మారిన ఓ సాధువు హల్ చల్ చేయగా.. అతడి వీడియోలు, ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. తమకేం తెలియదన్న హోంశాఖ ఈ సమయంలో... మహాకుంభ మేళాకు వచ్చిన ఈ ఐఐటీయన్ బాబాను ఆశ్రమం నుంచి పంపించేశారనే విషయం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియా వేదికగా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాలను వెల్లడిస్తూ తాజాగా నిప్పులు చెరిగాడు ఐఐటీయన్ బాబా. ఈ సందర్భంగా తనకు మతిస్థితిమితం లేదని అంటున్నారంటూ.. అలా అంటున్నవారిపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా స్పందించిన ఐఐటీయన్ బాబా... అర్ధరాత్రి సమయంలో నిర్వాహకులు తనను వెళ్లిపోమన్నారని.. తనకు మతి స్థితిమితం లేదని అన్నారని తెలిపారు. తనకు సర్టిఫికెట్ ఇవ్వడానికి తనకంటే మానసిక స్థితి తెలిసిన సైకాలజిస్టులు ఇక్కడ ఉన్నారా అంటూ ఆయన మండిపడ్డారు. అయితే... ఆశ్రమ గురువు మహంత్ సోమేశ్వర్ పూరీని దూషించడమే ఐఐటీయన్ బాబాను ఆశ్రమం నుంచి పంపించేయడానికి గల కారణం అని అంటున్నారు.

## అమెరికాలో నిలిచిన టిక్‌టాక్ సేవలు..




**వాషింగ్టన్- నవభూమి:**ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ స్క్రీన్ షాట్ తెగ షేరింగ్ అవుతున్నది. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌అగ్రరాజ్యం అమెరికాలో తన సేవలను నిలిపివేసింది. జనబాహుల్యంలో విశేష ఆధరణ పొందిన ఈ షార్ట్ వీడియో యాప్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం ఆదివారం నుంచే అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు స్వయంగా ఆ కంపెనీ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ ప్రకటించింది. ఈ మేరకు ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు తన సేవలను మూసివేస్తున్నట్లు మెసేజ్‌లు పంపిస్తున్నది. సరిగ్గా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణం స్వీకారం చేయనున్న ఒక్క రోజు ముందే టిక్‌టాస్ సేవలు నిలిచిపోవడం గమనార్హం. అమెరికాలో టిక్‌టాక్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం జనవరి 19 నుంచి అమల్లోకి రానుంది. దీంతో ఈ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాం అంటూ టిక్‌టాక్ తన వినియోగదారులకు సందేశం పంపించింది. కాగా, 2017లో ప్రారంభమైన టిక్‌టాక్‌ను భారత్ సహా అనేక దేశాలు ఇప్పటికే నిషేధించారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా దీని వినియోగంపై ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనంటూ అమెరికా ప్రతినిధుల సంభ ఇటీవల ఒక బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అదేవిధంగా జనవరి 19 లోగా యూఎస్ టిక్‌టాక్‌ను విక్రయిస్తారా? లేదా నిషేధాన్ని ఎదుర్కొంటారా? ఏదో ఒకటి నిర్ణయించుకోవాలంటూ అమెరికా సుప్రీం కోర్టు బైట్‌డ్యాన్స్‌కు డెడ్‌లైన్ విధించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే దేశంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు తాజాగా ఆ సంస్థ ప్రకటించింది. అయితే ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత టిక్‌టాక్ పునరుద్ధరణకు ప్రయత్నించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.

## పేలిన పెట్రోల్ ట్యాంకర్.. 77 మంది దుర్మరణం



**న్యూఢిల్లీ- నవభూమి:న్యూఢిల్లీ- నవభూమి:**ఓపశ్చిమ ఆఫ్రికా దేశం నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలడంతో 77మంది మరణించారు. సెంట్రల్ నైజీరియాలోని నైజర్‌లో ఉన్న సులేజా ప్రాంతంలో కొంతమంది ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి జనరేటర్ ఉపయోగించి పెట్రోల్ పంపు చేస్తుండగా పేలుడు జరిగింది. దీంతో పెట్రోల్‌ను పంపు చేస్తున్నవారితోపాటు చుట్టుపక్కన పదుల మీటర్ల దూరంలో ఉన్నవారు కూడా మరణించినట్లు నైజీరియా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 25 మంది గాయపడ్డారని పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. మృతుల్లో చాలామంది గుర్తించలేనంతగా కాలిపోయారని తెలిపింది. సరుకు రవాణాకు సరైన రైల్వే వ్యవస్థ లేకపోవడంతో నైజీరియాలో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. రెండు వారాల క్రితం డెల్టా స్టేట్‌లో ఫ్యూయల్ ట్యాంకర్ కోసం జరిగిన అల్లర్లలో ఐదుగురు మరణించారు. అదేవిధంగా గతేడాది అక్టోబర్‌లో పైప్‌లైన్ల నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనాలు ఎగబడటంతో జరిగిన పేలుళ్లలో సుమారు 153 మంది మృతిచెందారు. నైజీరియాలో ఆర్థిక పరిస్థితులు అంతకంతకూ దిగజారడంతో గత 18 నెలల్లో చమురు ధరలు 400 శాతం పెరిగాయి.

# స్కూల్ టీచర్‌పై నాకు క్రష్ ఉండేది : మీనాక్షి చౌదరి



నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్( కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడిదర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్.అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకొచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.






# కురచ దుస్తులకు సాయిపల్లవి అందుకే నో బెబుతుంది!

సాయి పల్లవి క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. తాను ఎంపిక చేసుకున్న పాత్రలే అంతటి గుర్తింపును..అభిమా నాన్ని తీసుకొచ్చాయి. హీరోయిన్ గా ఏ భామకు లేనంత క్రేజ్ సాయిపల్లవికి ఉంది. నేడు బాక్సాఫీస్ క్వీన్ గా తెలు గింట నీరాజనాలు అందుకుంటుంది. బాలీవుడ్ లో ప్రతిష్టాత్మక 'రామాయణం' చిత్రంలోనూ నటించే అరుదైన అవకాశం కేవలం సాయి పల్లవికి మాత్రమే వరించింది. ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా? సీతమ్మ పాత్ర పల్లవిని వెతుక్కుం టూ మరీ వచ్చింది.రాజకీయాల్లోకి కట్టప్ప కుమార్తె దివ్య ఆ పాత్రకు అన్ని రకాలుగా సాయి పల్లవి అర్హురాలు. గ్లామర్ పాత్రలకు పల్లవి ఎప్పుడూ దూరంగా ఉంటుంది. బోల్డ్ రోల్స్ అనేవి అమ్మడికి తెలియనే తెలియవు. ఇలా కొన్ని విలువలతో సినిమాలు చేస్తుంది కాబట్టే సాయిపల్లవి అంటే ప్రత్యేకమైన అభిమానం కనిపిస్తుంది. మరి అసలు సాయి పల్లవి కురచ దుస్తులు ఎందుకు వేసుకుని నటించదు? అన్న సంగతి మాత్రం ఇంత వరకూ ఎక్కడా రివీల్ చేయలేదు. తొలిసారి ఓ ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని అమ్మడు లీక్ చేసింది. తాను నటే అయినా పొట్టి బట్టలు వేసుకోవడానికి ఎంత మాత్రం ఇష్టపడనంది. ఆ దుస్తులు వేసుకుని నటిస్తు న్నప్పుడు ఎదుట వారు విమర్శించడం, అభ్యంతరాలు చెప్పడం అన్నది ఎంత మాత్రం నచ్చదంది. ఆ విమర్శలు ఎదుర్కోవడం కంటే అలాంటి దుస్తులు వేసుకోకపోవడమే మంచిదని పూర్తిగా దూరంగా ఉందంది. దీనికి మరో కారణం కూడా చెప్పుకొచ్చింది. జార్జియాలో చదువు కుంటున్నప్పుడు టాంగో డాన్స్ నేర్చుకుందిట. ఆడాన్స్ కోసం ఓ వైపు కట్ చేసిన పొట్టి డ్రెస్ ధరించిందిట. అది జరిగి చాలా కాలమవుతున్నా 'ప్రేమమ్' రిలీజ్ అనంతరం ఆ వీడియో ఎవరో లీక్ చేసి వైరల్ చేసారుట. దీంతో చాలా మంది తనని తీవ్రంగా విమర్శించారుట. దీంతో చాలా బాధ పడిందిట. అప్పుడే తనకంటూ కొన్ని నియమాలు విధించుకుని ముందుకెళు తున్నట్లు తెలిపింది. నటిగా ఎంట్రీ ఇచ్చిన నాటి నుంచి అలాంటి దుస్తుల విషయంలో మరింత జాగ్రత్తగా

# సంక్రాంతికి వస్తున్నాం బాక్సాఫీస్.. 5 రోజులైనా జోష్ తగ్గట్లే..




విక్టరీ వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించింది. కుటుంబ ప్రేక్షకుల కోసమే ఈ సినిమా రూపొందించబడినట్లు ఫస్ట్ లుక్ నుంచే అర్థమైంది. కథ, కామెడీ, ఎమోషనల్ డ్రామాలతో ఈ సినిమా మొదటి ఆట నుంచే మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక సంక్రాంతి పండుగ ప్రత్యేకంగా ఈ సినిమా ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ప్రతి పల్లె పట్నంలో కూడా మంచి ఆదరణ పొందిన ఈ చిత్రం, అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొందింది. ముఖ్యంగా కుటుంబ కథా చిత్రాలు పండుగల సమయంలో ప్రేక్షకులను మెప్పించగలవనే విషయాన్ని మరోసారి నిరూపించింది. ట్9రోజురోజుకు కలెక్షన్స్ లో ఈ సినిమా సరికొత్త రికార్డ్ లను క్రియేట్ చేసింది. వెంకటేష్ కెరీర్ లో ఇప్పటికే సోలో హీరోగా జెట్ స్పీడ్ లో 100 కోట్లు అందుకున్న సినిమాగా నిలిచింది.ఇక సంక్రాంతి అనంతరం కూడా మంచి వసూళ్ళు వేస్తుండడం విశేషం. వీకెండ్ లో కూడా కలెక్షన్లు గట్టిగానే వస్తున్నాయి. ఇప్పటివరకు వచ్చిన కలెక్షన్ల ప్రకారం సంక్రాంతికి వస్తున్నాం ప్రపంచవ్యాప్తంగా 5 రోజుల్లోనే రూ. 161 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇది సాధారణ కుటుంబ కథా చిత్రానికి సాధ్యమైన విశేషం కాదు. ప్రత్యేకంగా మూడో, నాలుగో రోజులతో పోలిస్తే ఐదవ రోజు కలెక్షన్లు మరింత పెరగడం ఈ చిత్ర విజయానికి అసలు నిదర్శనం అనేలా కామెంట్స్ వస్తున్నాయి.్లో ఈ సినిమా ప్రాఫిట్ జోన్‌లోకి ప్రవేశించడం చిత్ర నిర్మాణ సంస్థలకు ఆనందకర విషయంగా మారింది. ఈ చిత్రానికి దక్కుతున్న ఆదరణ, కలెక్షన్ల సునామీ 200 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటడానికి మార్గం సుగమం చేసింది. భీమ్స్ సిసిరోలియో సంగీతం కూడా సినిమా విడుదలకు ముందే మంచి బజ్ క్రియేట్ చేసింది. గోదారి గట్టు పాట అయితే ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. , ఇక అనిల్ రావిపూడి మ్యాజికల్ కామెడీ సీన్స్, వెంకటేష్ పర్ఫార్మెన్స్, మీనాక్షి చౌదరి ఐశ్వర్య రాజేశ్ లాంటి నటీనటుల అద్భుత నటన ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా నిలిపాయి. %బాశ్రీంశీ =ఝు% - సంక్రాంతికి వస్తున్నాం.. బయ్యర్లకు పండగే పండగ! పండుగ సమయం ఈ సినిమా విజయానికి మరింత బలాన్ని చేకూర్చింది. ఇంకా ఈ వీకెండ్‌లో వసూళ్లను మరో స్థాయికి తీసుకెళ్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. సంక్రాంతికి పోటీ గట్టిగానే ఉన్నప్పటికీ వెంకీ సినిమా ఈ స్థాయిలో క్రేజ్ అందుకుంటుంది అని ఎవరు ఊహించలేదు. జెట్ స్పీడ్ లోనే అనుకున్న టార్గెట్ ను ఫినిష్ చేయడం విశేషం. ఇక నిర్మాత దిల్ రాజు ఈ సినిమాకు సంబంధించిన థియేటర్ కౌంట్ ను ఇంకా పెంచుతున్నారు. చూస్తుంటే వీకెండ్ తరువాత కూడా సినిమా మంచి వసూళ్ళు రాబట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బులుగు బ్రాలో యంగ్ బ్యూటీ



క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో కిల్ చేయడంలో త్రిధా చౌదరి తర్వాతే! త్రిషకు మోడ్రన్ వెర్షన్ లా కవ్విస్తుంది ఈ బ్యూటీ. టాలీవుడ్ యంగ్ హీరోల సరసన వరుసగా అవకాశాలు అందుకుంది. 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రంలో నిఖిల్ సరసన నటించిన ఈ భామ ఆ తర్వాత 'మనసుకు నచ్చింది' అనే చిత్రంలోనూ నటించింది. సెవెన్, అనుకున్నదొక్కటి అయినదొక్కటి చిత్రాల్లోను నటించింది. జయాపజయాలకు అతీతంగా నేటితరం హీరోలకు త్రిధా మంచి ఆప్షన్. ఇటీవల స్పాట్ లైట్ అనే వెబ్ సిరీస్ లో త్రిధా అందాలు ఆరబోసిన తీరు చర్చగా మారింది. వెబ్ సిరీస్ ఆద్యంతం వేడెక్కించే లిప్ లాక్ లతో గుబులు పెంచింది. ఆ తర్వాత బాలీవుడ్ లో 'షంషేరా'లాంటి భారీ చిత్రంలోనూ నటించింది. కానీ ఇవేవీ తన ఫేట్ ని మార్చలేకపోయాయి. వీటన్నిటినీ మించి త్రిధా పట్టుదల ఆశ్చర్యపరుస్తోంది. సోషల్ మీడియాల్లో ఈ భామ జరంత స్పీడ్ కనబరుస్తోంది. ఇన్ స్టాలో నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో తన ఫాలోవర్స్ ని యంగేజ్ చేస్తోంది. తాజాగా త్రిధా షేర్ చేసిన కొత్త ఫోటోగ్రాఫ్ గుండెల్లో గుబులు పెంచుతోంది. ఈ ఫోటోగ్రాఫ్ లో త్రిధా బ్లూ అండ్ బ్లూ లుక్ లో కనిపించింది. శరీరాన్ని అతుక్కుపోయే బ్లూ టాప్ ని ధరించి, టైట్ ట్రాక్ లో హీట్ పెంచింది త్రిధా. త్రిధా ఫోటోషూట్ ఇప్పుడు యూత్‌లో హాట్ టాపిక్ గా మారింది. క్యూట్ బ్యూటీ సో హాలి అంటూ ఫ్యాన్స్ ఘాటైన కామెంట్లు చేస్తున్నారు. త్రిధా అందచందాలకు ముగ్ధలవుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని వాట్సాపుల్లోను జోరుగా వైరల్ చేస్తున్నారు. అంటే.. దానికి తన నుంచే సరైన సమాధానం రావాల్సి ఉంది. ఇటీవల బెంగాలీ చిత్రం 'బూమరాంగ్'లో కనిపించింది. తదుపరి దక్షిణాదిన మరిన్ని కథలు వింటోందని సమాచారం. ఈ బ్యూటీ టాలీవుడ్ లో బౌన్స్ బ్యాక్ అయ్యేందుకు దర్శకనిర్మాతలను సంప్రదిస్తోందని సమాచారం. కథలు వింటూ, సరైన అవకాశం కోసం ప్రస్తుతం వేచి చూస్తోంది. తెలుగులో తదుపరి చిత్రాన్ని ప్రకటించడానికి కొంత సమయం పట్టొచ్చని చెబుతున్నారు.

# వై.ఎస్ వివేకానంద రెడ్డి మర్డర్‌పై మూవీ.. 'హత్య' ట్రైలర్ చూశారా.!

దివంగత నాయకుడు, మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి(మర్డర్‌కి సంబంధించి ఓ చిత్రం రాబోతుంది. ఇప్పటికే వైఎస్ వివేకానంద రెడ్డి జీవిత కథ ఆధారంగా వివేకం అనే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన హత్యకు సంబంధించి వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు మేకర్స్. హత్య అంటూ రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. వైఎస్ వివేకా రాజకీయ, కుటుంబ నేపథ్యం, ఆయన హత్యకు ముందు వెనుక జరిగిన పరిణామాలతో ఈ చిత్రం తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాను జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.శ్రీవిద్య బసవ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నాడు. ధన్య బాలకృష్ణ రవి వర్మ, పూజా రామచంద్రన్, బిందు చంద్రమౌళి, శ్రీకాంత్ అయ్యంగార్, రఘునాథ్ రాజు, శివాజీ రాజా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# సంజు శాంసన్ కెరియర్ నాశనం చేస్తున్నారన్న శశిథరూర్..!



**న్యూదిల్లీ-నవభూమి;** ఫిబ్రవరిలో జరుగనున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కి బీసీసీఐ శనివారం జట్టును ప్రకటించింది. 15 మంది సభ్యుల జట్టులో యువ ఆటగాడు సంజు శాంసన్ కు చోటు దక్కలేదు. ఇటీవల ఫుల్ ఫామ్‌లో ఉన్న శాంసన్‌ను ఎంపిక చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. కీపర్లుగా రిషబ్ పంత్, కేఎల్ రాహుల్‌ను ఎంపిక చేశారు. ఈ క్రమంలో శాంసన్‌పై కేరళ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జయేష్ జార్జ్ మండిపడ్డారు. విజయ్ హజారే ట్రోఫీ లో శాంసన్ రాష్ట్ర జట్టు తరపున ఆడలేదని.. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని భావిస్తున్నారన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ (కేరళ క్రికెట్ అసోసియేషన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ ) మధ్య జరిగిన శిక్షణా శిబిరానికి హాజరు కాలేకపోయిన విషయాన్ని శాంసన్ ఇప్పటికే కేసీఏకు ఎలా తెలిపాడో థరూర్ వివరించారు.శాంసన్ కెరీర్ నాశనం చేస్తున్నారని ఆరోపణలుసోషల్ మీడియా వేదికగా కేరళ క్రికెట్ అసోసియేషన్‌పై శశి థరూర్ మండిపడ్డారు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ టోర్నమెంట్ల మధ్య శిక్షణా శిబిరానికి హాజరు కాలేకపోయినందుకు విచార వ్యక్తం చేస్తూ శాంసన్ కేసీఏకు లేఖ రాశాయని.. ఆ తర్వాత అతన్ని కేరళ జట్టు నుంచి తొలగించారని ఆరోపించారు. దీని కారణంగా జాతీయ జట్టు నుంచి తొలగించారని విమర్శించారు. విజయ్ హజారేలో అత్యధిక స్కోర్ 212 (నాటౌట్), భారతదేశం తరపున వన్డేల్లో సగటున 56.66 (దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి ఇన్నింగ్స్‌లో సెంచరీతో సహా) ఉన్న బ్యాట్స్‌మన్, క్రికెట్ నిర్వాహకుల అహంకారం కారణంగా శాంసన్ కెరియర్ నాశనమం అవుతుందన్నారు. శాంసన్‌ను జట్టు నుంచి తప్పించి విజయ్ హజారే ట్రోఫీలో కేరళ జట్టును క్వార్టర్ ఫైనల్‌కు చేరకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఏ యాజమాన్యం బాధపడడం లేదా? అంటూ విమర్శించారు.

# షూటర్ మను భాకర్ ఇంట్లో విషాదం.. రోడ్డు ప్రమాదంలో అమ్మమ్మ, మామయ్య దుర్మరణం..!



**న్యూదిల్లీ-నవభూమి;** షూటర్ మను భాకర్ ఇంట్లో విషాదం చోటు చేసుకున్నది. రోడ్డు ప్రమాదంలో మను భాకర్ అమ్మమ్మ, మామయ్య రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. హర్యానాలోని చర్ఖీ దాదరీలోని మహేంద్రగఢ్ బైపాస్ జరిగిన ప్రమాదంలో ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు. స్కూటీ, బ్రెజ్జా కారు ఢీకొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన తర్వాత.. డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతుల మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం కోసం సివిల్ ఆసుపత్రికి పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పారిస్ ఒలింపిక్ పతక విజేత షూటర్ మను భాకర్ మామయ్య యుధ్వీర్ సింగ్ ప్రా, అమ్మమ్మ సావిత్రిదేవి ప్రాణాలు కోల్పోయారు. యుధ్వీర్ (50) రోడ్‌వేస్ డ్రైవర్ కాగా.. సావిత్రి దేవి (70) కూడా క్రీడాకారిణి. ఆమె కూడా జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. యుధ్వీర్ ఇల్లు మహేంద్రగఢ్ బైపాస్‌లో ఉంది. స్కూటీపై డ్యూటీకి వెళు తున్నాడు. అదే సమయంలో ఆయన వెంట సావిత్రిదేవిని తీసుకెవెళ్తున్నారు. తమ్ముడి ఇంటి వద్ద దింపేందుకు వెళ్తున్న సమయంలో కలియానా మలుపు వద్దకు చేరుకోగానే.. అదుపు తప్పుతూ వచ్చిన కారు స్కూటీని ఢీకొట్టింది.

# చాంపియన్స్ ట్రోఫీలో ఆడేది 2023 ప్రపంచకప్ జట్టే..!



**న్యూదిల్లీ-నవభూమి;** ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టును బీసీసీఐ ప్రకటించిం ది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ రోహిత్ శర్మ శనివారం ముంబయిలో 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, ఇందులో పెద్దగా మార్పులేమీ కనిపించలేదు. దాదాపు 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులే ఉన్నారు. కొత్తగా నలుగురి ఆటగాళ్లను తప్పించి.. వారి స్థానంలో మరో నలుగురికి స్థానం కల్పించింది. ఈ నలుగురిలో ఇద్దరు కొత్తగా ఐసీసీ వన్డే టోర్నీలో ఆడనున్నారు.ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపికైన జట్టులో వన్డే ప్రపంచ కప్ జట్టులో ఉన్న కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, రవీంద్ర జడేజా ఉన్నారు. కొత్తగా వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ చేరారు. ఈ నలుగురికి ఇదే తొలి చాంపియన్స్ ట్రోఫీ కావడం విశేషం. అయితే, అర్ష్‌దీప్, పంత్ ఇంతకు ముందు ఐసీసీ టోర్నీల్లో ఆడిన అనుభవం ఉంది. కానీ, యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే మొదటి ఐసీసీ టోర్నీ. 2023 వన్డే ప్రపంచ కప్ జట్టులో, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ స్థానాల్లో ఈ నలుగురికి చోటు దక్కింది. హార్దిక్ గాయం కారణంగా దూరం కాగా.. శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం వచ్చింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**